## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)



బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ రమేష్ , బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ గార్లతో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి గారు పరిశీలించారు పోచమ్మ చెరువు వద్ద బతుకమ్మ పండుగ గతంలో ఎప్పుడు లేనివిధంగా ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఎమ్మెల్యే సూచించా రు బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మునిసిపల్ సిబ్బందితో ఈతగాళ్లను అందుబాటులో ఉంటారని తెలిపారు విద్యుత్ దీపాలు తాగునీరు అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు.మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 29 సెప్టెంబర్ 2025 పేజీలు : 12


ఖరారైన 31 జడ్పీల రిజర్వేషన్ లు

బీసీలకు13, ఎస్సీలకు6, ఎస్టీక 4, జనరల్ కు 8,

31 జడ్పీల్లో 15 సీట్లు మహిళ లకు

పీఆర్ డైరెక్టర్ గెజిట్ విడుదల

జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు కూ డా ఖరారు

అధికారులతో ఎస్ ఈసీ ప్రత్యేక సమావేశం

కమిషనర్‌కు 4 శాఖల నివేదిక లు

2 దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

నిర్వహణ వ్యయం రూ.350 కోట్లు

# మూడు దశల్లో ఎన్నికలు?

## ఏ క్షణమైనా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను 3 దశల్లో, ఎంపీటీ సీ, జడ్పీటీసీ ఎన్నికలను 2 దశ ల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎ న్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల నిర్వహణకు రూ. 35 0 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించ గా ఇందులో రూ.3.08 కోట్లు ఇప్పటికే విడుదలయ్యాయి. రాష్ట్రంలో 1,67,03,168 మం ది గ్రామీణ ఓటర్లు ఎన్నికల్లో పాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్ని కల నిర్వహణకు కాంగ్రెస్ ప్రభు త్వం ఎట్టకేటకు గ్రీన్‌సిగ్నల్ ఇ చ్చింది. దీంతో పంచాయతీ రా జ్‌శాఖ ఇందుకు సంబంధించిన కసరత్తు మొదలుపెట్టింది. రా ష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వేర్వేరు జీవోలు (జీవోనంబర్-9, 41, 42) మార్గదర్శకాలకు అనుగు ణంగా రిజర్వేషన్లను పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఖరారు చేశారు. రాష్ట్రంలో మొత్తం 31 జిల్లా ప రిషత్‌లు ఉండగా, బీసీలకు 13, ఎస్సీలకు ఆరు, ఎస్టీలకు నాలుగు, జనరల్ (అన్‌రిజ ర్వుడ్) స్థానాలు ఎనిమిదిగా ని ర్ధారించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 రిజర్వేషన్ ప్రకారం 31 జడ్పీల్లో 15 స్థానా లను మహిళలకు కేటాయిం చారు. ఈ మేరకు పంచాయ తీరాజ్ డైరెక్టర్ శనివారం గెజిట్ కూడా విడుదల చేశారు. జడ్పీ ల రిజర్వేషన్ల గెజిట్ కాపీ అంద గా, జిల్లావారీగా జడ్పీటీసీ, ఎం పీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వా ర్డుసభ్యుల రిజర్వేషన్ల గెజిట్ కాపీలు అందాల్సి ఉంది. ఇవ న్నీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎ స్ ఈ సీ)కు చేరగానే, నోటిఫికే షన్ ఇచ్చే అవకాశం ఉంది.

**తొలుత ఎంపీటీసీ ఎన్నికలు**

స్థానిక సంస్థల ఎన్నికలను మొత్తం మూడు దశల్లో బ్యాలె ట్ పద్ధతిలో నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయించింది. తొలు త ఎంపీటీసీ ఆ తర్వాత సర్పం చ్ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ప్ర భుత్వం నుంచి ఎన్నికలకు సం బంధించిన అన్ని నివేదికలు అందిన వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసర మైన ప్రక్రియలను పూర్తిచేసే ప నుల్లో ప్రస్తుతం ఎస్ఈసీ తల మునకలై ఉన్నట్టు తెలుస్తోంది. ఇక కోర్టుల్లో కేసులను సైతం ఎ న్నికల కమిషన్ క్షుణ్ణంగా పరిశీ లిస్తున్నట్టు తెలిసింది. రిజర్వే షన్ లపై దాఖలైన పిటిషన్‌ను వచ్చే నెల 8వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకు న్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై శని వారం రాష్ట్ర ఎన్నికల సంఘం (టీజీఎస్ఈసీ) కీలక సమావే శం నిర్వహించింది. రాష్ట్ర ఎన్ని కల కమిషనర్ రాణికుముదినీ నిర్వహించిన సమావేశానికి సీ ఎస్ రామకృష్ణారావు,

- మిగతా2లో

# ఘనంగా భగత్ సింగ్ జయంతి

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత హక్కుల సాధనకై పోరాడాలి

కొమురం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి





కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడీ గ్రామంలో ఘనంగా భగత్ సింగ్ 118 వ జయంతి ఈ సందర్భంగా యువజన నాయకులు మాట్లాడుతూ వలస వాద పాలనకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వతంత్రం రావాలని సమాన సమాజం ఏర్పడాలని మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థ పోవాలని పోరాడిన విప్లవ కారుడు కామ్రేడ్ భగత్ సింగ్ ఆయన స్ఫూర్తితో యువత హక్కుల సాధనకై పోరాడాలని ఉన్నారు ఈ కార్యక్రమంలో జాడి తిరుపతి వడ్లూరి శ్రీకాంత్ దుర్గం నిఖిల్ శ్రీకాంత్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు

# ఏడవ రోజు అమ్మవారిని శ్రీ మహా చండీ దేవి అవతారంగా ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజలు



మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ లో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాల లో భాగంగా ఆదివారం ఏడవ రోజు అమ్మవారిని శ్రీ మహా చండీ దేవి అవతారంగా ఘనంగా భక్తి ,శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంతంలోని భక్తులతో పాటు, ముఖ్యంగా అధిక శాతం మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య నగర దుర్గామాత మండలి కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురోహితులు బ్రహ్మశ్రీ పూసాల విజయ శర్మ మాట్లాడుతూ, విజయదశమి నిర్ణయము అపరాహ్న సమయంలో అనగా మధ్యాహ్నం సమయంలో దశమి ఏ రోజు ఉంటే ఆ రోజే చేసుకోవాలని అంతేకాకుండా శ్రవణా నక్షత్రం కూడా కలిసి రావాలని దాన్ని విజయదశమిగా నిర్ణయం చేయాలన్నారు. అక్టోబర్ 2న గురువారం మధ్యాహ్నం దశమి 3 గంటల వరకు ఉంటుందని అంతేకాకుండా శ్రవణ నక్షత్రము అదే రోజు ఉదయము 6.36 కే ప్రారంభమవుతుందని కాబట్టి విజయదశమి పండుగ రెండవ తేదీ గురువారం శు భమని తెలిపారు.

# సుప్రీంకోర్టు మీద మాకు భరోసా ఉంది





**వచ్చే రోజుల్లో లంబాడాలు ఎ స్టీ జాబితా నుండి తొలగి పో వాల్సిందే**

**మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

సుప్రీంకోర్టు పై నాకు నమ్మకం ఉంది త్వరలోనే లంబాడాలు ఎస్టీ జాబితా నుంచి తొలగి పోవాల్సిందే నని మాజీ ఎంపి రాజగోపాల్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు స్వయం బాపూరా వు స్పష్టం చేశారు.భద్రాచలం లో తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాల ధర్మ యుద్ధం భారీ భహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బా పూరావు హాజరయ్యారు.ముం దుగా సభ వేదికపై ఉన్న మహ నీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభ లో తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి ఆదివాసీ లు భారీగా తరలి రావడంతో సభ స్థలం కిక్కిరిసిపోయింది. ఈ



సందర్భంగా మాజీ ఎంపి రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరా వు మాట్లాడుతూ తమకు సు ప్రీంకోర్టు మీద భరోసా ఉందని, ఆదివాసీ లకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న నమ్మకం ఉందని అన్నారు. రాబోయే కొన్ని రోజుల్లోనే లంబాడ, సు గాలి సోదరులు ఎస్టీ జాబితా నుంచి తొలిగిపోవాల్సిందే నని అన్నారు. రాజ్యాంగం ప్రకారం లంబాడిలు ఎస్టీ లు కాదని, తొ మ్మిది తెగల ఆదివాసిలకు ద క్కాల్సిన రిజర్వేషన్ లను లం బాడీలు తీసుకుంటూ అమా యక



ఆదివాసీలకుఅన్యాయం చేస్తున్నారన్నారు. తాము రాజ్ గోండ్ సేవ సమితి తరపున రా ష్ట్ర వ్యాప్తంగా శాంతియుతం గా ధర్నాలు, ర్యాలీలు, సభల ను నిర్వహిస్తున్నమాన్నారు. ఆర్టికల్ ప్రకారం లంబాడిలు ఎస్టీలు కాదని, కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్ర ధాని నరేంద్ర మోదీ లు సుప్రీం కోర్టు కు నివేదికలు ఇచ్చి ఆది వాసులకు న్యాయం చెయ్యా లన్నారు.

## సీనియార్టీ కాదు ప్రజల్లోమెలిగే సిన్సియారిటీ అభ్యర్థులకే టికెట్లు

**అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తాం.. బిజెపి, బిఅర్‌యస్ టార్గెట్గా పనిచేయాలి**

**ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం**

**మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్‌తో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దశ దిశ ఏర్పాట్లు**


ఖానాపూర్ సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి )

ఇటీవల స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల రిజర్వేషన్ల నేపథ్యంలో ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ నాలుగు మండలాలు పాత తాలూకా ముఖ్య కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బొజ్జొపటేల్ దశ దిశ ఏర్పాట్లు చేశారు పార్టీలో సీనియర్ కాదు ప్రజల్లో మెలిగే సిన్సియారిటీ వ్యక్తులకే టికెట్లు కేటాయిస్తామని బిజెపి టిఆర్ఎస్ టార్గెట్గా 20 నెలల్లో చేసిన అభివృద్ధిని క్షేత్రస్థాయిలో ప్రచారంలోకి తీసుకెళ్లి గెలుపే టార్గెట్గా పనిచేయాలని అన్నారు రిజర్వేషన్లు జరిగిన ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపిలకు లకు సంబంధించిన దాంట్లో పైరవులు ఏమి లేవని ఎలక్షన్ కమిషన్ ద్వారా రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు జరగాయని ఎలాంటి అపోహలకు తావివ్వరాదని బొజ్జపటేల్ అన్నారు అయితే సామాజిక పరంగా టికెట్ల కేటాయింపు ఉంటుందని ఎస్టీ రిజర్వేషన్ల అభ్యర్థుల్లో ఒకచోట లంబాడ ఒకచోట ఆదివాసి గోండు సామాజిక వర్గాలతో పాటు ఎస్సీల్లో సైతం అన్ని కోణాల్లో సామాజిక వర్గాలని క్రోడీకరించి లికట్ల కేటాయింపు ఉంటుందని అన్నారు పార్టీల్లో గ్రూపులకు తావు లేకుండా పని చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఎలాంటి గ్రూపులు లేవని తెలపరిచేందుకే మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్ తో



సమావేశం సమిష్టిగా ఏర్పాటు చేసి ఎన్నికల్లో పోరాడి 4 మండలాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల జడ్పిటిసిలు ఎంపీపీలు కైవసం చేసుకుంటామని అన్నారు 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో జరగని అనేక సంక్షేమ పథకాలు రేషన్ కార్డు అయితే నేమి సన్న బియ్యం నిరుపేదలకు ఇందిరమ్మండ్లతో పాటు వాడవాడల్లో గ్రామ గ్రామాన మండల పట్టణ స్థాయిలో తాగునీరు రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన వాటిని ప్రచారంలో ముందుకు తీసుకెళ్లి గెలుపు దిశగా కార్యకర్తలుముందు ఉండాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు

### బిజెపి ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు



ఖానాపూర్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి )

ఖానాపూర్ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్ జయంతి ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, భారతదేశ స్వాతంత్రం కోసం 23 ఏండ్ల పిన్న వయసులోనే ఉరికంబం ఎక్కిన స్వాతంత్ర సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ అని ఆయన చేసిన పోరాట పటిమను కొనియాడారు,ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ ,ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్,జిల్లా సీనియర్ నాయకులు నల్లా రవీందర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మదిరే శ్రీనివాస్,సీనియర్ బిజెపి నాయకులు పోల్సాని అనిల్ రావు,ప్రధాన కార్యదర్శులు కొండవేని రమేష్,దాసరి శ్రీనివాస్,జెట్టి సురేందర్ మహిళా మోర్చా బొప్పారపు సత్యవతి గారు, బత్తుల నారాయణ పలువురు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

### రిమ్స్ ఆసుపత్రి ఎదుట ఘణంగా బతుకమ్మ సంబరాలు

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,**


ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి లో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనం గా నిర్వహిం చారు. ఇందులో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదన పు కలెక్టర్ శ్యామలాదేవి,రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి న రేందర్ రాథోడ్ లతో కలసి బ తుకమ్మ వేడుకల్లో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా బతుకమ్మ కు ప్రత్యేక పూజలు చేసి, మ హిళా ఉద్యోగులతో కలిసి కో లాటం, బతుకమ్మ ఆటలు ఆ డుతూ ఆనందింప జేశారు.

### బతుకమ్మల నిమజ్జనాలు సురక్షిత ప్రాంతాల్లోనే నిర్వహించుకోవాలి

ఖానాపూర్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి )



మహిళలకు అత్యంత ఇష్టమైన పండగల్లో బతుకమ్మ పండుగ కాగా అత్యంత భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు భక్తితో కొలిచే బతుకమ్మ నిమజ్జనా కార్యక్రమాన్ని సజావుగా జరిగేందుకు సహకరించాలని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సుందర్ సింగ్ కోరుతున్నారు అధిక వర్షాలు వరదల వల్ల పట్టణంలోని గోదావరి నది ఉప్పంగి పారడంతో బతుకమ్మలు అక్కడ నిమజ్జనం చేయడానికి అణువు కాకుండా ప్రమాదకరంగా ఉంటుందని దీన్ని గమనించి చుట్టుపక్కల గల కుంటలు చెరువులు కాలువలలోనే నిమజ్జనం జరిపేందుకు పట్టణ పెద్దలు మహిళలు నిర్ణయించుకోవాలన్నారు అలాగే దుర్గ దీక్ష భక్తులు సైతం గోదారి స్థానాలకు వెళ్ళరాదని ప్రమాదాన్ని గమనించి మేసులుకోవాలని కమిషనర్ కోరారు

### వంద సంవత్సరాలుగా ఆరెస్సె స్ హిందూ సంఘటన చేస్తోంది

**పొన్నపల్లి సోమయాజులు**




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

వంద సంవత్సరాలుగా రాష్ట్రీ య స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ )హిందూ సంఘటన కోసం పని చేస్తోందని వనవాసీ కల్యాణాశ్రమం అఖిల భారతీ య మార్గదర్శక్ పొన్నపల్లి సో మయాజులు అన్నారు. శక్తి కో సం నిత్య శాఖలో ప్రార్థన కూ డా చేస్తున్నామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక టేలర్స్ కాలనీలో రాష్ట్రీ య స్వయంసేవక్ సంఘ్ ఆధ్వ ర్యంలో విజయ దశమి ఉత్స వం జరిగింది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొ ఫెసర్ ముమ్మడి నర్సింగ్ రావు హాజరయ్యారు. ఆరెస్సెస్ దేశ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తూ, హిందూ సంఘటన కో సం పని చేస్తోందన్నారు.వక్తగా విచ్చేసిన పొన్నపల్లి సోమయా జులు మాట్లాడుతూ సమాజం లో అధర్మం నాశనం కావాలం టే సమాజం సంఘటితంతోనే సాధ్యమన్నారు. సమాజాన్ని శ క్తిమంతం చేయడానికి, వ్యక్తి ని ర్మాణం కోసం, వ్యక్తిలో దైవీ శక్తి నింపడానికి హెడ్గేవార్ సంఘ్ ను స్థాపించారని పేర్కొన్నారు. హిందూ సమాజం ఆత్మ విస్మృ తి, భయం భయంగా వున్న రో జుల్లో సంఘ స్థాపన జరిగింద ని, ఇప్పుడు తాను హిందువు ను అని చెప్పుకునే స్థాయికి సంఘం ఎదిగిందని అన్నారు. ఉపేక్ష, వ్యతిరేక భావన నుండి ఇప్పుడు అందరూ స్వీకరించే స్థాయికి సంఘ్ ఎదిగిందని తె లిపారు. సంఘ్ పై ఎమర్జెన్సీ విధించినా, స్వయంసేవకుల ను అరెస్ట్ చేసినా, అణచేసినా, సంఘ్ ఎదుగుతూనే వచ్చింద న్నారు. స్వయంసేవకుల త్యా గాల వల్ల సమాజంలో చాలా పరివర్తన సాధ్య మవుతోంద న్నారు. హెడ్గేవార్ ఊహించిన స్థితి ఇప్పుడు వస్తోందన్నారు. ఆరెస్సెస్ సమాజంలో సద్భావ న, సామాజిక సమరసత కో సం పని చేస్తోందని, పంచపరి వర్తన్ ద్వారా సమాజంలో పరి వర్తన తీసుకురావడానికి ప్రయ త్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.భారత్ అత్యంత దేశమని, ఇతర మతస్థులు దా డులు చేసినా, తట్టుకుని నిల బడిందని అన్నారు. భారత్ ధర్మంగా వుంటే ప్రపంచం మొ త్తం శాంతంగా వుంటుందని, భగవంతుడు ఇలా రచన చేశా రన్నారు. ఇప్పుడు ఆరెస్సెస్ గురించి తెలుసుకోవాలన్న ఉ త్సుకత బాగా పెరిగిందని, సం ఘ్ పై విదేశాల్లో అధ్యాయనం కూడా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు విభా గ్ సంఘచాలక్ ప్రతాప్ రెడ్డి, స్వయంసేవకులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

### జీఎస్టీ తగ్గుదలతో వినయోగ దారులపై తగ్గిన భారం ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

స్వదేశీ సంస్కరణల మూలం గా వినియోగదారులపై జిఎస్టి భారం తగ్గిందని, దీంతో పేద మధ్యతరగతి వర్గాలకు ఊరట కలిగిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం బి ర్లా ఓపస్ పెయింట్స్ గ్యాలరీ, శ్రీ దుర్గా ట్రేడర్స్ దుకాణ సము దాయాన్ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వర్తక వ్యాపార రంగం లో భారతదేశం వృద్ధిరేటును పెంచుకోవడమే గాక, ఆర్థిక సంస్కరణలు పేద, మధ్య తర గతి వినియోగదారులకు ఊర ట కలిగిస్తున్నాయన్నారు. ఇటీ వల ప్రధాని నరేంద్ర మోడీ అనే క వస్తువులపై జిఎస్టి భారం త గ్గించడంతో ధరలు కూడా తగ్గు ముఖం పట్టాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్ అగర్వాల్, మేఘ రాజ్, దినేష్ మాటోలియా, గజానంద్, విజ య్ అగర్వాల్, రమేష్ శర్మ, బజరంగ్ లాల్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

### భూమయ్య చిరునవ్వు పలక రింపు పనులను మై మరిపింప జేస్తాయి

**ఎమ్మెల్యే పాయల్ శంకర్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)



పదవీ విరమణ చేస్తున్న ఎంపీ డీవో భూమయ్య ఎక్కడ ఎ ప్పుడు కలిసినా చిరునవ్వుతో పలకరిస్తే మనం ఆయన వద్ద కు వెళ్లిన పనులను సైతం మరి చిపోయే విధంగా చేసేవని ఎ మ్మెల్యే పాయల శంకర్ అన్నా రు. ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ సమయంలో బదిలీలు, అనం తరం పదవీ విరమణ సహజ మని పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మావల మండలం ఎం పీడీవో ఆకుల భూమయ్య పద వి విరమణ కార్యక్రమంలో ఆ యన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే పదవి విరమ ణ పొందుతున్న భూమయ్య ను శాలువా పూల బొకేతో స త్కరించి పదవి విరమణ శు భాకాంక్షలు తెలిపారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమయ్యకు తనకు గత 30 ఏళ్ల నుండి అనుబంధం ఉంద ని, ఆయన ఎక్కడ ఏ హెూదా లో ఉన్నా నిబద్ధతతో పని చేసే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం భూమయ్యను చూస్తే పదవీ వి రమణ పొందే అధికారిగా లేర ని మరో కొన్ని సంవత్సరాలు సైతం పని చేసే విదంగా ఉత్సా హంగా ఉన్నారన్నారు. ఈ కా ర్యక్రమంలో పలు రాజకీయ పార్టీ లో నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తారు మరైనా రిజర్వేషన్లు తలకిందులైన ఆశావాహుల కలలు

ఖానాపూర్ సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి )



స్థానిక ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపీ రిజర్వేషన్లు ఊహించిన విధంగా కాకుండా తార్మారవ్వడంతో ఆశావాహుల కలలు తలకిందులు అయ్యాయి ఖానాపూర్ మండల జడ్పిటిసి ఎస్టి గిరిజన తెగకు రిజర్వేషన్ కాగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బీసీ మహిళకు కేటాయించబడింది అయితే ఖానాపూర్ కడం మండలాల జడ్పిటిసి గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్ కలలో కన్నా పలువురి ఆశావాహుల కలలు తలకిందులయ్యాయి ఖానాపూర్ నియోజకవర్గం లోని పూర్తిస్థాయి ఎస్సీ ఎస్టీ జనాభా కలిగిన మండలాల్లో బిసి ఓసి జనరల్ కాగా ఖానాపూర్ కడెం మండలాలు జెడ్పిటిసి లు ఎస్టీగా ఎస్టి ప్రభావిత మండలాలైన పెంబి ఇంద్రవల్లిలు జనరల్గా కావడం తదితర పార్టీల నాయకులను విస్మయానికి గురిచేసింది ఖానాపూర్ కడం మండలం జడ్పిటిసి బిసి జనరల్లేదా మహిళా రిజర్వుడ్ అయితే ఈ స్థానం నుంచి పోటీ చేసి జిల్లా పరిషత్ చైర్మన్ గా కావాలన్నా జాతీయ పార్టీల నాయకుల ఆశలు నిరాశలయ్యాయి ఖానాపూర్ పట్టణం మున్సిపాలిటీ కావడంతో జడ్పిటిసిగా పోటీ చేసేందుకు పక్క గ్రామాల్లో సైతం ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకున్న నాయకులు రిజర్వేషన్లతో కంగుతిన్నారు నిర్మల్ జిల్లా ప్రజా పరిషత్ బీసీకి రిజర్వేషన్ కాగా ఖానాపూర్ నియోజకవర్గానికి అధికార పార్టీ ఎమ్మెల్యేగా గెలవడంతో ప్రతిపక్ష బి ఆర్ ఎస్ బిజెపి పార్టీ నాయకులు ఎలాగైనా ఇక్కడ ప్రాంతం నుంచి గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్గా కొనసాగేందుకు కలలు కన్నారు నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో నిర్మల్ ముధోల్ బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా ఖానాపూర్ నియోజకవర్గం లో అధికార పార్టీ ఎమ్మెల్యే కొనసాగుతున్నారు అయితే ప్రతిపక్షం బిజెపి పార్టీఈ ప్రాంతం నుంచి జెడ్పిటిసి గా గెలిచి ఖానాపూర్ నియోజకవర్గానికి జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు వ్యూహాన్ని పన్నారు ప్రతిపక్ష హెూదాలో ఉన్న ఈ ప్రాంతానికి కచ్చితంగా చైర్మన్ తీసుకుంటామన్న ధీమా నిరాశగా మారింది ఇదిలా ఉండగా ఆశా వా హుల్లో లో ఎంపిటిసి స్థానాలు గెలిచి మండల అధ్యక్షులుగా కూర్చోవాల్సిన సీట్లు సైతం తార్మర్ కావడంతో అధికార పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల్లోనూ నిరాశ నిశ్రుహలు కొనసాగుతున్నాయి అయితే ఈ రిజర్వేషన్లు ఎలాంటి పైరవీలకు తావు లేకుండా జరిగాయని ఎన్నికల కమిషన్ సంబంధిత అధికారులు తెలియజేస్తున్నారు

## పంట పొలంలో కరెంటు వైర్ పెట్టి ఒక వ్యక్తి మృతికి కారణ మైన వ్యక్తుల అరేస్ట్,రిమాండ్

**పంట పొలాలలో కరెంటు వైర్లు పెట్టినట్లయితే ఇక జైలుకే**

ఇచ్చోడ, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)




పంట పొలాల్లో కరెంట్ వైరు పెట్టి ఒక వ్యక్తి మృతి కి కారణ మైన ఇద్దరు వ్యక్తులను అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన ట్లు ఇచ్చోడ సిఐ బండారి రా జు తెలిపారు. రోల్ మామడ గ్రామానికి చెందిన సదుమాకే సంతు బాయ్ తన తండ్రి అ యిన మెండాడి రంబు అనే వ్యక్తి గత 20 న కనిపించకుం డా పోయి ప్రమాద వశాత్తు క రెంటు వైర్ తగిలి చనిపోయా డని ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగిం దని, అయితే కేసు దర్యాప్తులో భాగంగా ఈ కరెంటు వైర్ ను బాబ్జి పేట్ గ్రామానికి చెందిన చిక్రమ్ పాండు అనే వ్యక్తి అమ ర్చినట్లు తేలిందని, ఈ విచార ణలో భాగంగా చిక్రంపాండు అ డవిపందులకు రక్షణ కొరకై అ తి ప్రమాద మైన కరెంటు వైర్ ను ఏర్పాటు చేసాడని,ఈ కరెం టు వైర్ ముట్టి నట్లయితే చని పోతారని తెలిసి కూడా ఆయ న కరెంట్ వైర్ ను తన పొలం చుట్టూ ఏర్పాటు చేసి మండా డే రంబు మృతికి కారమయ్యా డని, ఆ శవం దొరికి నట్లైతే అ తని పై కేసు అవుతుందని, ఆ శవాన్ని మాయం చేయాలని తన బామ్మర్ది అయిన మండా డి ఈశ్వర్ సహాయం తీసుకుని ఆ శవాన్ని కడెం వాగులో పారే యడం జరిగిందని తెలిపారు. ఈ కేసు పూర్తి విచారణ అనం తరం చిక్రం పాండు ఏ పాండు రంగ్, మండాడి ఈశ్వర్ లను ఆదివారం అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇచ్చోడ పో లీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజు వివరించారు.ఎవరైనా రైతులు పంట రక్షణ కొరకై ప్రమాద కర మైనటువంటి కరెంటు వైర్లు పె ట్టి నట్లయితే వారి పై కేసు న మోదు చేసి రిమాండ్ కు తరలి స్తామని ఇచ్చోడ సీఐ బి.రాజు తెలిపారు.

## న్యాయ వాది సుధీర్ కుమార్‌కు అత్యున్నత సేవా పురస్కా రం



ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

న్యాయవాది, సేవా నిరతి, విజ య దశమి పురస్కరించుకొని హైదరాబాద్ లోని శ్రీ త్యాగ రా య గాన సభలో సమాజ సేవ లకు అత్యున్నత సేవాపురస్కా రం ప్రముఖ న్యాయవాది సుధీ ర్ కుమార్ సంగెంను వరించిం ది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని అడేగామ (కె) గ్రామానికి చెందిన సంగెం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుదీ ర్ చేస్తున్న సేవలకు తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ, సేవా ఫౌండేషన్, సత్య సంగీత ఇం టర్నేషనల్ సంయుక్తంగా నిర్వ హించిన సేవా అవార్డు వారికి సొంతం అయింది. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూదన చారి, సం ఖ్యా శాస్త్ర పితా మాహులు శ్రీ దైవజ్ఞ శర్మ, సినీ తారలు శృతి, మాణిక్, సత్య, సంగీత, ఇంట ర్నేషనల్ అధ్యక్షులు శ్రీ ఓంకార్ రాజు, తదితరులు పాల్గొని వా రికి సేవా పురస్కారం తో సత్క రించారు. ఈ పురస్కారం తన భాద్యత ఇంకా పెంచిందని న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం పేర్కొన్నారు. ఆదిలాబా ద్ న్యాయ వాదికి అవార్డు వ రించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంద్రనగర్ దుర్గా మాత మండపంలో కన్య పూజ

ఖానాపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి )



శరన్ నవరాత్రల్లో భాగంగా పట్టణం లోని ఇంద్రనగర్ లో కన్యపూజా ఆదివారం అర్చకులు అభిషేక్ శర్మ నిర్వహించారు మాతా కరుణ కటాక్షాలు కన్యలపై ఉండి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలన్న దృకృథంతో ప్రత్యేక పూజ చేశామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ దేవతి గంగాధర్ నేత శ్యామ్ సుందర్ బూర్గుల శంకర్ ఇంద్ర నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 27 ,( ప్రజాజ్యోతి ).

శనివారం కలెక్టరేట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు కలెక్టరేట్ లో లక్కీడ్రా




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 27 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., మహిళా, జనరల్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.

## ఘణంగా ప్రారంభం అయిన శ్రీ నవశక్తి దుర్గామాత పాదయా త్ర ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో చలో శ్రీ నవశక్తి దుర్గామాత పాద యాత్ర ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పాదయాత్రకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆది లాబాద్ పట్టణం శ్రీ వాసవి క న్యకా పరమేశ్వరి ఆలయం నుంచి పాద యాత్రను ఎమ్మె ల్యే పాయల్ శంకర్ ప్రారంభిం చారు. అంతకు ముందు ఆల యంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూ జలు నిర్వహించారు. కాషాయ జెండాలను చేతపట్టుకుని భక్తు లు పాదయాత్రలో పాల్గొనగా జై మాతాజీ నినాదాలతో ప్ర ధాన వీధులు మారు మ్రోగా యి. ఈ కార్యక్రమంలో ఆర్య వై శ్య సంఘం నాయకులు, బిజె పి నాయకులు లాలా మున్నా, రత్నాకర్ రెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

## కొత్త డిజిపి ని కలిసిన ఆదిలా బాద్ ఎమ్మెల్యే

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)



నూతనంగా నియామకమైన డీజీపీ శివధర్ రెడ్డి ఐపిఎస్ ని ఆయన కార్యాలయంలో ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్ష లు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముఖ్రా బి గ్రామస్తులు

**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం దిశగా అడుగులు**

**గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



ఇచ్చోడ, సెప్టెంబర్ 28,( ప్రజా జ్యోతి)

ఇచ్చొడ మండలంలోని ముఖ్రా (బి)గ్రామ పంచాయతీ పరిధి లోని రఘు గూడ, మంకు గూ డ గ్రామానికి చెందిన సోంరావ్, పరమేష్, శేఖర్, భీంరావ్, సురే ష్, రవి, గంగారాం, జంగుబా పు లతో పాటు పలువురుబోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ క్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోనే నియోజకవర్గ అ భివృద్ధి సాధ్యమని తెలుసుకొ ని వారి వెంటే నడవాలని నిర్ణ యించుకున్నామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జా దవ్ మాట్లాడుతూ గులాబీ జెండా విజయం దిశగా అడు గులు వేస్తున్నామని, కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత ప్రజలు తీసుకున్నార ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, శేఖర్ తదితరులు ఉన్నారు.

## హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్




లక్ష్మణ్ చందా, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనెల శశిరాజ్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ ధర్మారం శాఖ ఆధ్వర్యంలో స్థానిక పోచమ్మ మందిర్ దగ్గర విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు , మహిళలు, బాలలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే స్పూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య**

ఖానాపూర్ సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి)



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలోఉమ్మడిజిల్లాలు కార్యదర్శి నంది రామయ్య ఆదివారం ఖానాపూర్ మండలంలోని అడవి సారంగాపూర్, జిల్లేడు కుంట గ్రామాలలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహించారు ఆయా గ్రామాల్లో జరిగిన సదస్సులకు పార్టీ నాయకులు మడావి అంకుష్ రావు, ఆత్రం భీమ్రావులు అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య మాట్లాడుతూ జ్యోతిరావు బాపులే సత్యశోధకు సమాజ్ స్థాపించి 152 సంవత్సరాలు అయినందున స్పూర్తితో కుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని ఏ దేశంలో లేని కుల వ్యవస్థ ఈ దేశంలో అత్యంత దుర్మార్గంగా కొనసాగుతుందని కూకటి వేళ్ళతో కుల వ్యవస్థను పెకిలించాలని నందిరామయ్య అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జక్కుల రాజన్న, లింగు, భీమ్రావు, చందు, మోహన్ సుందర్, గంగారాం, రాజు తదితరులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభు త్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అ సెంబ్లీ ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి.. దాల్డా కంపెనీ కాలనీలో భారీ చేరికలు**
**కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో చేరిన కాలనీ వాసులు.. కండు వాలు కప్పి స్వాగతించి న కంది శ్రీనివాస రెడ్డి**
**మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పిలు పు**






ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ గరీబోళ్ల పార్టీ అని ఎప్పుడు కూడా పేదల సంక్షేమం కోసమే పని చేస్తుంద ని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం పట్ట ణంలోని 44వ వార్డు లోని డా ల్డాకంపెనీ కాలనీ లో రఫీక్ , స లీం ఆధ్వర్యంలో జరిగిన చేరిక ల కార్యక్రమానికి ఆయన హాజ రయ్యారు. కాంగ్రెస్ శ్రేణులు కా లనీ వాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభు త్వం మన రాష్ట్రానికి ఒరగ బె ట్టిందేమీ లేదని విమర్శించారు. పేదల సంక్షేమాన్ని పట్టించు కో వడంలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తూ, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ పేదల సొంతింటి కల తీ రిస్తే ఎమ్మెల్యే పాయల్ శంకర్ అవి బీజేపీ ఇస్తున్నట్టుగా చెప్ప కుంటున్నాడని అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఒక్కటే పేదల గురించి ఆలోచించి పని చేస్తుం దన్నారు. పేదలకు ఏ ప్రభు త్వం ఇవ్వని విధంగా సన్న బియ్యం ఇస్తుందన్నారు. కేం ద్రం గ్యాస్ సిలిండర్ ధరను వె య్యికి పైగా పెంచితే మన ప్ర భుత్వం సబ్సిడి భరించి పేద లకు ఐదు వందలకే అందిస్తుం దన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 250 యూని ట్ల వరకు ఉచిత విద్యుత్ ,కొత్త రేషన్ కార్డులు అందించిన ఘ నత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నా రు. తాను గరీ బోళ్ల పక్షమని, పేదలకు ఏ కష్టం వచ్చినా ఆ దుకోవడానికి సిద్దంగా ఉంటాన న్నారు. కాంగ్రెస్ పార్టీని,తనను నమ్మి చేరుతున్న వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా నన్నారు. అందరికి అండగా ఉంటానని ఎళ్లవేలలా అందు బాటులో ఉంటానని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల లో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలి పించుకోవాలని,అందరం కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్ట సత్తా చాటాలని పిలుపు ని చ్చారు. ఈ కార్యక్రమంలో మా జీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీ ర్ రంజాని, ఇమ్రాన్ , ఖిజర్ పాషా, గిమ్మ సంతోష్ రావు, కోలా నరసింహులు, లోక ప్రవీ ణ్ రెడ్డి, ప్రశాంత్, పోతారెడ్డి, ఎంఏ షకీల్, రఫీక్, ఖలీం, న రేష్, శరత్, కొండూరి రవి, మా నే శంకర్, ఇర్ఫాన్, ఖమర్ బే గం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత హారతిలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




ఇచ్చోడ, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)



ఇచ్చొడ మండలంలోని నర్సా పూర్ గ్రామంలో గల దుర్గామా త మండపంలో నిర్వహించిన హారతికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాద వ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప సభ్యులు ఎమ్మెల్యేని సన్మానించారు. వీ రి వెంట మండల కన్వీనర్ కృ ష్ణా రెడ్డి, మాజీ సర్పంచుల సం ఘం అధ్యక్షులు ముండే పాం డురంగ్, కైలాష్, చందు, నర్వ డే రమేష్, రాథోడ్ సురేందర్ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగాల పేరిట మోసం చేసిన వ్యక్తిపై పిడి ఆక్ట్ నమోదు

**చంచల్ గూడా జైలుకు తరలింపు**

**నిరుద్యోగ యువతీ యువకుల ను మోసం చేసిన వ్యక్తి పై ఇది వరకే 25 కేసులు నమోదు**

**ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)




ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం శంకర్ గూడ గ్రామా నికి చెందిన జవాడే కృష్ణ ఎ లాంటి అనుమతులు లేకుండా ఎస్ కే డిజిటల్ మైక్రో ఫైనాన్స్ ఆఫీసులు అదిలాబాద్, ఉ ట్నూర్ లలో తెరిచి అందులో ఉద్యోగాలు ఇస్తానని సుమారు గా 300 పైగా నిరుద్యోగులు ఒ క్కొక్కరి నుండి 20,000/- ఇత ర ఉద్యోగాల పేరిట కూడా డ బ్బులు వసూలు చేసుకుని, వా రికి ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేయగా, అతని పై ఆ దిలాబాద్, కొమరం భీమ్ ఆసి ఫాబాద్ జిల్లాలలో 25 కేసులు నమోదు అయ్యాయి. ఇతని పై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ పి డి యాక్ట్ ఉత్తర్వులు జారీ చే యగా, అతనికి పీడీ యాక్ట్ ఉ త్తర్వులు అందించి, అతనిని చర్లపల్లి జైలుకు తరలించారు. ప్రజలను మోసం చేస్తున్న వ్య క్తులపై చట్ట ప్రకారం కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరిం చారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసిన ఆదివాసీలు**



ఇచ్చోడ, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆది వాసి గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇచోడ మం డలం మేడిగూడ రాయిసెంటర్ పరిదిలో 09 ఆదిమ తెగలు, ఆదివాసీ సంఘాల సమక్షంలో సమావేశము ఏర్పాటు చేశా రు. అక్టోబర్ 6 న (సోమవా రం) ఇచ్చోడలో మహా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో సమస్త ఆదివాసీలు పాల్గొనాలని, రాయిసెంటర్ ప రిదిలో ఉన్న పటేల్ లు, 9 తెగ లు, ఆదివాసీ సంఘాల బా ధ్యులు, ఉద్యోగ– ఉపాధ్యా యులు కూడా పోల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మేడి గూడ సార్ మేడి మెస్రం శంభు, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడాప నగేష్, ఆదివాసి సేన అధ్యక్షు డు కొమరం కోటేశ్వర్, జె ఏ వై ఎస్ నాయకులు మెస్రం ఆనం ద్ రావు, తుడుందెబ్బ బోథ్ డి విజన్ అధ్యక్షుడుఆత్రంమహేం దర్, రాయి సెంటర్ సార్ మేడి మెస్రం దేవ్ రావు, మేడిగూడ పటేల్ మడావీ భీమ్ రావు, సా యం విశ్వనాథ్ తదితరుల తో పాటు 37 గ్రామాల పటేల్ లు, దేవరీలు, మహాజన్ లు పాల్గొ న్నారు.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కంది శ్రీనివాస రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ఘనం గా జరుగుతున్నాయి. జిల్లాలో ని బేల మండలం మసాల బీ గ్రామంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కం ది శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహ పరిచా రు. అంతకు ముందు గ్రామాని కి చెందిన పలు సమస్యలపై చర్చించారు. ఏ సమస్య వచ్చి నా గ్రామస్తులకు తాను అండ గా ఉంటానని కంది శ్రీనివాస రెడ్డి వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జైనథ్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పాటిల్,డైరెక్టర్ మడావి చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫై జుల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, యువజన కాం గ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సామా రూపేష్ రెడ్డి,ఠాక్రె అశోక్, కిసా న్ సెల్ మండల అధ్యక్షులు ఘ న్యామ్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు విట్టల్ దేవతడే, నానాజీ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఠాక్రె అశోక్ పాటిల్, సుదాం రెడ్డి, బండి సుదర్శన్, ఇట్టడి రాజా రెడ్డి, బండి నందు, రమేష్ పా టిల్, బొాక్రె శంకర్,వాంఖడే రు ప్ రావ్, విపిన్ ఠాక్రె, ఈశ్వర్ దొటే, తదితరులు పాల్గొన్నా రు.

## భవానీ మాత ఆలయంలో కంది శ్రీనివాస రెడ్డి ప్రత్యేక పూజ లు




ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

దేవీ శరన్నవ రాత్రోత్సవాలు, బతుకమ్మ సంబురాలలో భా గంగా బేల మండల కేంద్రంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అ సెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి పర్యటించారు. మండలం లోని భవాని గూడలో గల భ వాని మాత ఆలయాన్ని సంద ర్శించారు. అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశా రు. ప్రజలందరు ఆయురారో గ్యాలు సంఖ సంతోషాలతో, సిరిసంపదలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ వ్యవసా య మార్కెట్ కమిటీ వైస్ చైర్మ న్ విలాస్ పాటిల్, డైరెక్టర్ మ డావి చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫైజుల్లా ఖాన్, మాజీ జడ్పీటీసీ రాందా స్ నాక్లే, యువజన కాంగ్రెస్ జి ల్లా ఉపాధ్యక్షులు సామా రూపే ష్ రెడ్డి, ఠాక్రె అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఘన్ శ్యామ్, ఎస్సి సెల్ మండల అ ధ్యక్షులు విట్టల్ దేవతడే, నా నాజీ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు ఠాక్రె అశోక్ పాటిల్, సుదాం రెడ్డి, బండి సు దర్శన్, ఇట్టడి రాజా రెడ్డి,బండి నందు, రమేష్ పాటిల్, బొాక్రె శంకర్,వాంఖడే రుప్ రావ్, వి పిన్ ఠాక్రె, ఈశ్వర్ దొటే, తదిత రులు పాల్గొన్నారు.

## నేడు శివాజినగర్ దుర్గామాత మండపంలో కుంకుమ పూజ అన్నదానం

ఖానాపూర్ సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి )



శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని శివాజీ నగర్ దుర్గామాత మండపంలో మహిళలచే కుంకుమ పూజ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దుర్గామాత ఉత్సవ కమిటీ తెలిపింది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు

# మూడు దశల్లో ఎన్నికలు..?

-మొదటిపేజీ తరువాయి

అడిషన ల్ డీజీ మహేశ్ భగవత్, పం చాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్య కార్యదర్యదర్శులు ఎన్ శ్రీధర్, సందీప్‌కుమార్ సుల్తాని యా, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ హరికిరణ్ తదితరలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎన్ని కల నిర్వహణకు సంబంధించి న అంశాలపై పంచాయతీ రా జ్, పోలీస్, ఎక్సైజ్ శాఖల నివే దికలను ఎలక్షన్ కమిషన్ తీ సుకున్నది. గతంలో హైకోర్టు ఇ చ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీలోపు స్థానిన సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయా ల్సి ఉంది. కానీ, తాజా పరిణా మాల నేపథ్యంలో హైకోర్టు వి ధించిన డెడ్‌లైన్‌లోగా ఎన్నిక లు పూర్తిచేసే పరిస్థితి లేదు.ఆ లోపు కనీసం నోటిఫికేషన్ ప్రక టించి, ఎన్నికల ప్రక్రియను ప్రా రంభించామని, వచ్చే నెలాఖ రులోపు పూర్తిచేస్తామని, ఆ మేరకు అనుమతి ఇవ్వాలని హైకోర్టుకు విన్నవించేలా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం చె ప్పాలని చూస్తున్నట్టు తెలిసిం ది.

**ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి**

రాష్ట్రంలోని 12,760 గ్రామ పం చాయతీలు, 1,12,534 వార్డు లు, 5,763 ఎంపీటీసీలు, 565 జడ్పీటీసీలకు ప్రత్యక్షంగా, 56 5 మండల ప్రజాపరిషత్ అధ్య క్షులు (ఎంపీపీలు), 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు పరోక్షం గా ఎన్నికలు జరుగుతాయి. మొత్తం పంచాయతీల్లో వంద శాతం ఎస్టీ లున్న పంచాయతీ లు 1,248, షెడ్యూల్డ్ ప్రాంతా ల్లోనివి 1,289, ఇతర ప్రాంతా ల్లోనివి 10,223. రాష్ట్రంలో 11 గుర్తింపు పొందిన పార్టీలు, 31 నమోదు పార్టీలు తమ గుర్తు లపై జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్ని కల్లో పాల్గొంటాయి.




గ్రామ పం చాయతీ ఎన్నికలు పార్టీ రహి తంగా జరుగుతాయి.

**మహిళా ఓటర్లే ఎక్కువ**

తెలంగాణ గ్రామీణ ప్రాంతా ల్లోని మొత్తం 1,67,03,168 మంది ఓటర్లలో 85,36,770 మంది మహిళలు, 81,65,894 మంది పురుషులు.. 504 మం ది ఇతరులు ఉన్నారు.

**సమస్యాత్మక కేంద్రాలు**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోసం మొత్తం 31,37 7 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. ఇందులో 8,123 స మస్యాత్మక, 8,113 అతి సు న్నిత, 515 అత్యంత సున్నిత మైనవి. 1,12,720 పంచాయ తీ పోలింగ్ కేంద్రాల్లో 19,774 సమస్యాత్మకం, 21,093 అతి సున్నిత, 2,324 అత్యంత సు న్నితమైనవి.

**బ్యాలెట్ బాక్స్‌లు**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు 37,652, పం చా యతీ ఎన్నికలకు 1,35,264 బ్యాలెట్ బాక్స్‌లు అవసరం కాగా 1,18,547 సిద్ధం చేశారు.

**ఎన్నికల సిబ్బంది**

జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కు 651 మంది, ఎంపీటీసీ ఎ న్నికలకు 2,337 మంది ఆర్వో లు, 2,340 మంది ఏఆర్‌వోలు, 39,533 మంది ప్రిసైడింగ్ అధి కారులు, 1,58,725 మంది ఇ తర సిబ్బంది పాల్గొంటారు. గ్రా మ పంచాయతీ ఎన్నికల్లో 4,956 మంది ఆర్వో మొదటి దశ, 14,407 మంది ఆర్వో రెం డో దశ, 79,798 మంది ప్రిసై డింగ్ అధికారులు, 1,03,318 మంది ఇతర సిబ్బంది పాల్గొం టారు.

**న్నికల దశలు ఇలా**

పంచాయతీ ఎన్నికలు మొదటి దశలో 41 మండలాల్లోని 1,09 8 చోట్ల జరుగుతాయి. ఇక్కడ 9,324 వార్డులున్నాయి. రెండో దశలో 272 మండలాల్లోని 5, 910 గ్రామాల్లో నిర్వహిస్తారు. 52,190 వార్డులున్నాయి.మూ డో దశలో 252 మండలాల్లోని 5,752 గ్రామాల్లో చేపడతారు. ఇక్కడ 51,020 వా ర్డులున్నా యి. మొదటి దశలో 290 జ డ్పీటీసీలు, 2,977 ఎంపీటీసీ లు, రెండో దశలో 275 జడ్పీ టీసీలు, 2,786 ఎంపీటీసీల్లో ఎన్నికలు జరుగుతాయి.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి



స్వతంత్ర సమరయోధులు భగత్ సింగ్ జయంతి వేడుకలను ఆదివారం రాజేష్ పివ్వాల్, రాణి పివ్వాల్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజేష్ పివ్వాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబీ జాట్ సిక్కు కుటుంబంలో 27 సెప్టెంబరు 1907న పంజాబ్‌లోని లియాల్‌పూర్ జిల్లాలోని బంగా గ్రామంలో అప్పటి బ్రిటిష్ ఇండియా నేటి పాకిస్తాన్‌లో జన్మించాడు విద్యావతి ఆమె భర్త కిషన్ సింగ్ సంధులకు భగత్ సింగ్ జన్మించారు.లాలా లజపత్ రాయ్ మరణం,సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్ ను ఏర్పాటుచేసింది.అయితే కమిషన్ సభ్యుడిగా ఒక్క భారతీయుడిని కూడా నియమించకపోవడంతో భారత రాజకీయ పార్టీలు దానిని బహిష్కరించాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పలు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబరు 1928న కమిషన్ లాహోర్ ను సందర్శించినప్పుడు సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా లాలా లజ్పత్ రాయ్ నేతృత్వంలో నిశ్శబ్ద అహింసా పద్ధతిలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. అయితే హింస తలెత్తడానికి పోలీసులు కారణమయ్యారు.లాలా లజ్పత్ రాయ్ ఛాతీపై పోలీసులు లాఠీలతో కొట్టారు.దాంతో అతను తీవ్రంగా గాయపడ్డారు.ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. పోలీసు అధికారి స్కాట్ను హతమార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్గురు, జై గోపాల్. సుఖ్వ్ థాపర్లతో అతను చేతులు కలిపాడు. స్కాట్ను గుర్తించిన జై పాల్ అతనును కాల్చమంటూ సింగ్ కు సంకేతాలిచ్చాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ %జీ.్రా%. సాండర్స్ కనిపించినప్పుడు సింగ్ కు జై పాల్ సంకేతమిచ్చాడు. ఫలితంగా స్కాట్కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంటపడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. భగత్ సింగ్ ను పిన్న వయసులోనే బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతి వేడుకల్లో హెచ్ రవీందర్, సుందిళ్ల రాజన్న, దానపల్లి తిరుపతి, రామిరెడ్డి, లక్ష్మి దేవి, నక్కవెంకటస్వామి, కుమార స్వామి, కొమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## లంచాల మత్తులో అధికారులు!

# పైసలు ఇస్తేనే ఫైల్ పై సంతకం!

మంచిర్యాల రూరల్ సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలలోని పలు ప్రభుత్వ శాఖలలోని అధికారులు ఈ ఏడాదిలో గడిచిన 9 నెలల కాలంలో పలువురు అధికారులు విధి నిర్వహణలో లంచం డిమాండ్ చేసి రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు చిక్కారు.నస్పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన ఎన్.సుగుణాకర్ ఒక దోపిడి కేసులో 2లక్షలు తస్కరణకు సంబంధించిన ఫిర్యాదు అందించిన బాధితుడిని బెదిరించి 30 వేలు లంచం డిమాండ్ చేసిన కేసులో ఏసీబీ అధికారులు ఏప్రిల్ 18న ఎస్పై కేసు నమోదు చేశారు. మంచిర్యాల మండల తహసీల్దార్ కార్యాలయంలో రైతు భూమి సర్వే చేసి నివేదిక, పంచనామ కాపీని అందించేందుకు సహాయం చేయడానికి 16 వేలు డిమాండ్ చేసి నాలుగు వాయిదాలుగా ఫోన్ పే ద్వారా తీసుకొని మళ్ళీ 10 వేలు డిమాండ్ చేసి నగదు రూపంలో అందించాలని రైతును డిమాండ్ చేసిన నేరంలో డిప్యూటీ సర్వేయర్ పొలం మంజుల,ప్రైవేట్ వ్యక్తి ప్యాగ ఉదయ్ కుమార్ ను జూన్ 4న ఏసిబి అధికారులు వీరిపై కేసు నమోదు చేశారు. కోటపల్లి మండలంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తించిన అకిరెడ్డి నవీన్ కుమార్ ఒక రైతు భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు తండ్రి ఆధార్ నమోదు చేసి ప్రాసెస్ చేసి ఉన్నతాధికారులకు దస్తావేజులు సమర్పించడానికి 10 వేలు లంచం డిమాండ్ చేసిన నేరంలో ఏసీబీ అధికారులు డిప్యూటీ తహసీల్దార్ తో పాటుగా ప్రైవేట్ వ్యక్తి అంజన్న పై జూలై4న వీరి పై కేసు నమోదు చేశారు.మంచిర్యాల సహాయ కార్మిక అధికారి, సిర్పూర్ కాగజ్ నగర్ ఇన్చార్జి కాటం రామ్మోహన్, భవన నిర్మాణ సంఘం లో కార్మికుడిగా నమోదు చేసుకొని విధులు నిర్వర్తిస్తున్న వ్యక్తి మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు అతని మరణానికి సంబంధించిన అంత్యక్రియలు ఖర్చు కోసం పత్రాలు ప్రాసెస్ చేయడానికి 50 వేలు లంచం డిమాండ్ చేసిన కేసులో జూలై 18న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.ఇదే రోజున బెల్లంపల్లి సహాయ కార్మిక అధికారిని పాక సుకన్య భవన నిర్మాణ కార్మికుడు సహజ మరణ దావతో పాటుగా అంత్యక్రియలు ఖర్చుల దస్తావేజును ప్రాసెస్ చేయడానికి ఉన్నతాధికారుల అనుమతికి పంపడానికి 30 వేలు లంచం డిమాండ్ చేసిన కేసులో ఏసీబీ అధికారులు ఆమెతో పాటుగా వ్యక్తిగత సహాయకురాలు రాజేశ్వరి పై కేసు నమోదు చేశారు.కోటపల్లి ఆరోగ్య కేంద్రం ఇన్చార్జితో పాటుగా అంగరాజు పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించిన గడియారం శ్రీనివాస్ ఒక వ్యక్తికి సంబంధించిన కరువు బత్యాల బిల్లులు సిద్ధం చేయడానికి వాటిని కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డి.డి.ఓ.కి సమర్పించడానికి 6వేలు లంచం డిమాండ్ చేసిన నేరంలో ఏసీబీ అధికారులు ఆగస్టు 12న కేసు నమోదు చేశారు.హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ కార్యదర్శి అక్కల వెంకటస్వామి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుడి ఇంటి బిల్లు కోసం 1 లక్ష మంజూరుకి బేస్మెంట్ ఫోటోలు తీసి దశలవారీగా పురోగతి ని యాప్ లో అప్లోడ్ చేయడానికి లబ్ధిదారుని నుండి కార్యదర్శి 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు సెప్టెంబర్ 3న రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కన్నేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలోని పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి విభాగంలో టెక్నికల్ అసిస్టెంట్ బానోతు దుర్గాప్రసాద్,లబ్ధిదారుడికి సంబంధించిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద నిర్మింపబడిన పశువుల కొట్టడానికి సంబంధించిన కొలతను కొలతల పుస్తకంలో నమోదు చేసి పెండింగ్ బిల్లును మంజూరుకై 10 వేలు లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులు ఈనెల 28న రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని కేసు నమోదు చేశారు.ప్రభుత్వాధికారులకు వేలల్లో,లక్షల్లో జీతాలు అందిన కొంతమంది అక్రమ సంపాదనకు పక్కదారులు తొక్కుతూ ప్రజల రక్తం పిలుస్తూ పైశాచిక ఆనందం పొందుతూ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారు.ఏసీబీ అధికారులు అవినీతి అధికారులపై దాడులు ముమ్మరం చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రజలు గ్రామాలలో చర్చించుకుంటున్నారు.

# పంట సాగుకు సమృద్ధిగా యూరియా నిల్వలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:

జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని చెన్నూరు మండలం సుద్దాల గ్రామంలో గల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి యామిని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి ఆకస్మికంగా సందర్శించి యూరియా నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో జిల్లాలోని రైతులందరికీ పంట సాగుకు అవసరమైన యూరియా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని, సాగుకు అవసరమైన యూరియా తీసుకొని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ముందస్తు సాగుకు, అవసరానికి మించి యూరియా తీసుకోకూడదని, యూరియా పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సాగు చేస్తున్న రైతులకు సమయానుసారంగా యూరియా అందించడం జరుగుతుందని, ఈ మేరకు రైతులు సహకరించాలని తెలిపారు. అంతకుముందు చెన్నూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సర్వే ల్యాండ్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ప్రభుత్వం త్వరలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు ఇతర సంబంధిత ఎన్నికల అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు శిక్షణలో అందించిన అంశాలను నేర్చుకుని ఎన్నికల నిర్వహణలో ఖచ్చితంగా వ్యవహరించాలని, ప్రక్రియ నిర్వహణలో అనుమానాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తిగా యువత విద్యార్థులు తీసుకోవాలి

**పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)




అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి జిల్లా అధ్యక్షులు ప్ర ధాన కార్యదర్శి సాయికుమార్ అశోక్ మాట్లాడుతూ స్వాతం త్ర్య సమర యోధుడు, ప్రఖ్యా త ఉద్యమకారుడు, ఎర్ర కాగి తాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడని కొనియాడారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదా న్ని ఇచ్చింది కూడా భగత్ సిం గే నని, భారత స్వాతంత్ర్యోద్య మం లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు. ఈ కారణంగా నే షహీద్ భగత్ సింగ్ గా కొని యాడబడుతున్నాడు.1929 లో భగత్ సింగ్ జననం 28 సెప్టెంబరు 1907బంగా, జార న్వాలా తహ్సీల్, ఫైసలాబాద్ జిల్లా(ల్యాల్‌పుర్ జిల్లా), పంజా బ్, బ్రిటిష్ పాలిత భారతదేశం (నేడు పాకిస్తాన్) మరణం (వ యసు 23) లాహోర్, పంజాబ్, బ్రిటిష్ పాలిత భారతదేశం, (నే డు పాకిస్తాన్) నవజవాన్ భా రత సభహిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ కీర్తి కి సాన్ పార్టీ ఉద్యమంభారత స్వాతంత్ర ఉద్యమంహిందు స్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ పార్టీ స్థాపక సభ్యులలో ఆయన ఒక డు. ఇప్పటి పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా గ్రామం లో కిషన్ సింగ్, విద్యావతి దం పతులకు భగత్ సింగ్ జన్మిం చాడు. భారత్‌లో బ్రిటీషు పా లన ను వ్యతిరేకిస్తూ విప్లవాత్మ క ఉద్యమాలను చేపట్టిన కు టుంబంలో అతను జన్మించా డు. యుక్త వయస్సులోనే ఐరో పా విప్లవ ఉద్యమాలను గురిం చి చదివిన సింగ్ అరాజకవా దం, సామ్యవాదమునకు ఆకర్షి తుడయ్యాడు. అనేక విప్లవా త్మక సంస్థల్లో అతను చేరాడు. గణతంత్ర సంఘంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ అనతికాలం లోనే అందులోని నాయకుల్లో ఒకడుగా ఎదిగిన అతను, ఆ తర్వాత దానిని హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘం గా మార్చాడు. భారత, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డి మాండ్ చేస్తూ 64 రోజులు చే పట్టడం ద్వారా సింగ్ విపరీత మైన మద్దతును కూడ గట్టుకు న్నాడు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లాలా లజ్‌ప త్ రాయ్ హత్య నేపథ్యంలో ఒ క పోలీసు అధికారిని కాల్చినం దుకు అతనిని ఉరితీశారు. అ తను ఉత్తరదాయిత్వం భారత స్వాతంత్ర్య సిద్ధికి పోరాడేలా భారత యువతను ప్రేరేపించిం ది. నాయకులు రవి తుకారం జ్యోతిరామ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 13 జడ్పీలు

**ఎస్సీలకు 6, ఎస్టీలకు 4, అన్ రిజర్వ్‌డ్ 8 రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి**

**లాటరీ పద్ధతిలో మహిళలకు 50 శాతం స్థానాల ఎంపిక**

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలలో బీసీలకు 13 కేటా యించారు. ఎస్సీలకు 6, ఎస్టీ లకు 4, మిగిలిన 8 స్థానాలను జనరల్ కేటగిరీకి నిర్దేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీరాజ్ శాఖ శనివా రం రాత్రి తుది రిజర్వేషన్లను ఖరారు చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఈ జాబి తాలను రూపొందించింది. ఇ ప్పటికే వార్డులు, గ్రామ పంచా యతీలు, ఎంపీటీసీ, జడ్పీటీ సీ, ఎంపీపీ, జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ రి జర్వేషన్లను ఖరారు చేయ గా శనివారం మహిళా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయింది. పంచా యతీరాజ్ డైరెక్టరేట్‌లో రాష్ట్రం లోని 31 జిల్లా పరిషత్ ఛైర్ ప ర్సన్ స్థానాల రిజర్వేషన్ల ప్రక్రి యను నిర్వహించారు. రాజ కీయ పార్టీల సమక్షంలో మొ త్తం స్థానాలలో 50 శాతానికి లాటరీలు తీసి వాటిని మహి ళా రిజర్వేషన్ స్థానాలుగా ఎం పిక చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల జాబితా ను రూపొందించి శనివారం రా త్రి గెజిట్ నోటిఫికేషన్ విడుద ల చేశారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలలో మ హిళా రిజర్వేషన్లను ఖరారు చేయగా ఆర్డీవోలు తమ పరి ధిలోని సర్పంచులు, ఎంపీటీ సీల రిజర్వేషన్ల జాబితాను, ఎంపీడీవోలు పంచాయతీ వార్డులలో రిజర్వేషన్ల జాబితా ను సిద్ధం చేశారు. రాత్రి పొద్దు పోయేంతవరకు జిల్లాల నుంచి డైరెక్టరేట్‌కు సమాచారం రాగా వివరాలను క్రోడీకరించి గెజిట్ల ను విడుదల చేశారు. ఆదివా రం ఉదయం రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించారు.

**ఛైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేష న్లు ఇలా**

ఎస్టీలకు ఖమ్మం, వరంగల్. ఈ కేటగిరీలో మహిళలకు కేటా యించిన స్థానాలు– ములుగు, నల్గొండ.ఎస్సీలకు సంగారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జోగులాంబ గద్వాల. ఈ కేటగిరీలో మహి ళలకు కేటాయించిన స్థానాలు– హనుమకొండ, జనగామ, రం గా రెడ్డి, బీసీలకు జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, కు మురంభీం ఆసిఫాబాద్, నిర్మ ల్, సిద్దిపేట, సూర్యాపేట, వికా రాబాద్, ఈ కేటగిరీలో మహిళ లకు కేటాయించిన స్థానాలు మహబూబ్‌నగర్, మంచిర్యా ల, నాగర్‌కర్నూల్, నిజామాబా ద్, యాదాద్రి భువనగిరి, వన పర్తి.జనరల్ కేటగిరీలో భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, మహ బూబాబాద్, మెదక్ ఉండగా ఈ కేటగిరీలో మహిళలకు కే టాయించిన స్థానాలు– ఆదిలా బాద్, జగిత్యాల, నారాయణ పేట, పెద్దపల్లి.

**అక్కడా మహిళలు పోటీ చేయవచ్చు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ కేట గిరీల్లో తమకు కేటాయించిన స్థానాల్లోనే గాక మహిళలు ఇ తర స్థానాల్లోనూ పోటీ చేయ వచ్చని ప్రభుత్వం గెజిట్‌లో పే ర్కొంది.

## దసరా సెలవుల్లో ఉచిత నృత్య శిక్షణ శిబిరం



కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్28 (ప్రజా జ్యోతి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి స్కూల్‌లో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, మోక్షిత డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో దసరా సెలవుల సందర్భంగా గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు ఉచిత నృత్య శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జడ్‌పిఎస్ఎస్ స్కూల్ పెట్రోల్ పంప్, గౌట్ హైస్కూల్, శిశుమందిర్ హైస్కూల్, భట్టుపల్లి గౌట్ హైస్కూల్ విద్యార్థులతో పాటు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణ శిబిరాన్ని జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ మరియు కేశవ్ సర్ సందర్శించి, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉచితంగా నృత్య కళను నేర్పిస్తున్న డాన్స్ మాస్టర్ డోంగ్రే సంతోష్ ను అభినందించారు. మాస్టర్ డోంగ్రే సంతోష్ మాట్లాడుతూ, శిక్షణ పొందిన విద్యార్థులతో వచ్చే నెలలో ప్రత్యేక నృత్య ప్రదర్శన నిర్వహిస్తామని, ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తామని తెలిపారు. సుమారు 60 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. వీరిలో జడ్.పి.ఎస్.ఎస్ స్కూల్ పెట్రోల్ పంప్, ఓల్డ్ హైస్కూల్, కేరళ స్కూల్, డి.ఏ.వి స్కూల్, శిశుమందిర్ హైస్కూల్, వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఉన్నారు.

## దుర్గా మాతని దర్శించుకున్న బిజెపి నాయకులు



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి

మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ మందమర్రి పట్టణంలో గల దుర్గామాతను ఆదివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ తోపాటు మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్, సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ పాల్గొన్నారు. రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర యువ నాయకులు ధార సాగర్ మందమర్రి పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి రాత్రులు ఘనంగా నిర్వహిస్తారని దుర్గాదేవి యొక్క ఆశీస్సులు పట్టణ ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని ఆయన అన్నారు.అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ మరియు సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్ అక్కల రమేష్ సప్పిడి నరేష్ తో కలిసి బోనాలను అమ్మవారికి సమర్పించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అక్కల రమేష్, పట్టి వెంకటకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు డివి దీక్షితులు,మందమర్రి రూరల్ అధ్యక్షులు జనార్దన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతునూరి రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రే ఆవుల వినయ్, పట్టణ ఉపాధ్యక్షుడు శనిగారపు శ్రీనివాస్, కార్యదర్శి దుర్గం సత్యంబాబు ప్రియాంక, మంగ శ్రీ లలిత,రజిత సంధ్య, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దండేపల్లి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)

మండల కేంద్రంలోని భారతి విద్యానికేతన్ హైస్కూల్ కు సంబంధించిన 2006-2007 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.18సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

చదువులమ్మ ఒడిలో విద్యాబుద్ధులు నేర్చుకొని వృత్తి రీత్యా ఎక్కడెక్కడో ఉంటున్న స్నేహితులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక వేదిక ఎంచుకొని చిన్ననాటి మధుర స్మృతులను పంచుకున్నారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని శారద శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2004-05 టెన్త్ క్లాస్ బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు హాజరై తమకు ఒకటి నుంచి పదవ తరగతి వరకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను వేదికపై పిలిచి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు . ఆత్మీయ సమ్మేళనానికి విద్యార్థి విద్యార్థినిలు పెద్ద మొత్తంలో తరలివచ్చి తమ కుటుంబంతో సహా వచ్చి చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకుని, ఆనందోత్సాహాల మధ్య ఆత్మీయంగా పలకరించుకున్నారు. 20 ఏళ్ల కింద స్కూల్ సంబంధించి విషయాలను చర్చించుకుంటూ సంతోషంగా గడిపారు . విద్య నేర్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ప్రసంగిస్తూ మీ మీ రంగాల్లో మరింత రాణించాలని మనసారా దీవించారు .ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వడ్నాల సత్యనారాయణ, పెరిక సత్తయ్య, పింగిలి సంపత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,రాజు ,కూసు తిరుపతి , రఘుపతి రెడ్డి, రామకృష్ణ ,ఉట్ల రాజనందం, సత్యనారాయణ, ఉపాధ్యాయునీలు ఉజ్వల ,గాయత్రి ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## సాయి కుంట వాడలో బతుకమ్మ ఆడుతున్న అక్క చెల్లెలు చీరల పంపిణీ

మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



మంచిర్యాల సాయి కుంట వాడలో బతుకమ్మ ఆడుతున్న అక్క చెల్లెలు కు దసరా కానుకగా తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో 100 మందికి అక్కాచెల్లెళ్లకు చీరలను పంపిణీ చేశారు .గత ఐదు సంవత్సరాల నుంచి అక్కాచెల్లెళ్లకు సద్దుల బతుకమ్మ కానుకగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని, అక్కాచెల్లెళ్లు అందరు కూడా ఆనందాలతో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకోవాలని అక్క చెల్లెలు కు దసరా కానుకగా తాజా కోరారు . సాయి కుంట ప్రజలకు ఎల్లవేళలా అన్ని సందర్భాల్లో అండగా ఉంటామని తెలిపారు . ఈ కార్యక్రమంలో సాయి కుంట యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జై విజయ దుర్గ భవాని మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 13వ వార్డు గణేష్ నగర్ జై విజయ దుర్గ భవాని మండపంలో ఆదివారం శ్రీ మహా చండి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు చక్రవర్తి మంత్రోచ్ఛరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భవాని ల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వనపర్తి ప్రవీణ్ ప్రశాంతి, లేల్లా అశోక్ లత, కోల బానేష్ లక్ష్మి, రాజేందర్ సరిత, ఉషయ్య పోషక్క, దొంతమల్ల రమేష్ ఉష, దంతమల్ల శ్యామ్ లావణ్య, సాయికుమార్ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## చండీ హెూమం జ్వాలలో వెలిసిన శ్రీ దుర్గా దేవి

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):



పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా కాశీ విశ్వనాథ దేవాలయంలో శ్రీ దుర్గా మాత శరణా నవరాత్రుల మహెూత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ మహా చండీ దేవి అవతారంలో అమ్మవారికి ఉదయం కాల పూజ నిర్వహించి చండీ ఉపాసకులు శ్రీ రామచంద్ర శర్మ పూజారి చేతుల మీదుగా చండీ హెూమ కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అమ్మవారు హెూమం పూజలు పూర్ణాహుతి సమర్పించిన సందర్భంలో ఒక్కసారిగా జ్వాలలు ఎగిసిపడంగా ఫోటోలు తీస్తుండగా అమ్మవారు ఆ యొక్క జ్వాలలు శ్రీ దుర్గా మాత అవతారంగా కనిపించడం జరిగింది. దీంతో భక్తులందరూ శ్రీ దుర్గా మాత అమ్మవారు జ్వాలా రూపంలో కనిపించి అందరిని ఆశీర్వదించడానికి వచ్చినట్లు భక్తులందరూ కూడా ఆనందం వ్యక్తం చేసారు.

## డ్రగ్స్ కి దూరంగా ఉండాలి




దండేపల్లి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి).

యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని వెల్గనూర్ టీం యూత్ స్పిరిట్ అధ్యక్షుడు కాంద్రపు స్వామి అన్నాడు. ఆదివారం దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రామంలో టీం యూత్ స్పిరిట్ సభ్యుల ఆధ్వర్యంలో యువతలో డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించడానికి 3 కిలోమీటర్ల రన్నింగ్ రేస్ ను నిర్వహించారు.వెల్గనూర్ చుట్టు పక్కల ప్రాంతాల యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రన్నింగ్ రేస్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించిన ముగ్గరికి నగదు బహుమతులు అందజేశారు. అలాగే తదుపరి ఇరవైమంది విజేతలకు షూస్ ను బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చుట్టుపక్కల ప్రాంత యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు అయినా సొట్లపల్లి శ్రీధర్ పటేల్, గుర్రం సమ్మయ్య పటేల్.

కోటపల్లి : సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి



మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన కత్తెరసాల గ్రామం నుండి సట్లపల్లి శ్రీధర్ పటేల్ ,మరియు రాపనపల్లి గ్రామానికి చెందిన గుర్రం సమ్మయ్య పటేల్ ను నియమిస్తూ పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రైతుల సమస్యలు విద్యార్థులు హాస్టల్లో కొరకు బీసీ రిజర్వేషన్ల కొరకు మున్నూరు కాపు జాతి ఎదుర్కొంటున్న సమస్యల కొరకు పోరాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని గుర్తు చేశారు. ప్రతి నగరం పట్టణంలో మున్నూరు కాపు వసతి గృహాలు ప్రభుత్వ స్థలాలు ఇండ్లు ఇప్పించే ఏర్పాటుకై కృషి చేయాలని సామాజికంగా నష్టపోతున్న వారిని గుర్తించి మనం అండగా నిలవాలని తద్వారా బీసీ రాజ్యాధికార దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత మన పైన ఉందని గుర్తు చేశారు. అనంతరం శ్రీధర్ పటేల్ గుర్రం సమ్మయ్య పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు జాతి ఎదుర్కొంటున్న సమస్యలు బాధ్యతలు గుర్తు చేస్తూ తనపై నమ్మకం ఉంచి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని అన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



దండేపల్లి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి)

దండేపల్లి గవర్నమెంట్ హైస్కూల్లో 2007-2008 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమ గురువులను సన్మానించరు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనుభవాలను యోగక్షేమాలను పంచుకున్నారు. ఉత్సాహంగా గడిపారు.

## 30వ తేదీననే బతుకమ్మ ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవించాలి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ రమేష్

కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)



కాగజ్ నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వం ప్రకటించిన తేదీనే బతుకమ్మ పండుగను జరుపుకోవాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 30వ తేదీని బతుకమ్మ పండుగగా అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో, కొంతమంది వ్యక్తులు రాజకీయ లబ్ధి కోసం తమ అవసరాల ప్రకారం తేదీల్లో మార్పులు చేయడం సరైంది కాదని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ అంతటా 30వ తేదీనే బతుకమ్మ ఆడాలి. మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు. కాబట్టి అది మంచి రోజు కాదని చెప్పడం తప్పుడు అర్థం. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి అన్నారు. అలాగే, ఇప్పటి వరకు పట్టణంలో బతుకమ్మ కోసం చెరువు, కుంట, నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం 30వ తేదీని ప్రకటించినందున అందరం అదే రోజున బతుకమ్మ పండుగను జరుపుకోవాలి. ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం సరికాదు అని పిలుపునిచ్చారు

## గోదావరి వరద నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 28 ప్రజా జ్యోతి:

జిల్లాలో కురుస్తున్న వర్షాలు, ఎగువ ప్రాంతాల నుండి చేరుతున్న వరదనీటి కారణంగా గోదావరి నది తీరంలో నీటిమట్టం పరిస్థితిని ఎప్పటికప్పుడుపర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో గల గోదావరి నది తీరంలో వరదనీటి పరిస్థితిని పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షాలతో కడెం, ఎస్. ఆర్. ఎస్. పి. ప్రాజెక్టుల నుండి వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేసినందున శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి వరద నీటిని విడుదల చేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో గోదావరి నదిలో చేరుతున్న వరదనీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజా రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోదావరి నది వద్ద మున్సిపల్, పోలీస్ శాఖల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎవరు నదీ తీరానికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, భారీ కేడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య సుధావాహిని ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు,కవి సమ్మేళనం

మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )



సంగీత సాహిత్య సుధావాహిని ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు, కవి సమ్మేళనాన్ని మంచిర్యాల సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో సంగీత సాహిత సదా వాహిని అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగీత జిల్లా సాహితీ సమక్షమితి అధ్యక్షుడు నాయకులు మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీమతి దాసరి నర్సమ్మ విశిష్టత సంగీత సాహిత్య సదా వాహిని, ప్రధాన కార్యదర్శి దుర్గం రాజేశం గౌడ్ , ఈశ్వరి మల్లన్న మల్లేశం లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బతుకమ్మపై కవులు కవితలను వినిపించారు. సంస్థ ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య నిర్వహణలో ఈ కార్యక్రమం కొనసాగింది. సుమారు 50 మంది కవులు ఈ కవి సభలలో పాల్గొన్నారు . తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేకత సంతరించుకొని పండుగను బతుకమ్మ పండుగ భక్తులు అభ్యర్థించారు. బతుకమ్మ మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై సోమవారం సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది కనుక ఆదివారం సంస్థ తరపున కవిసమ్మేలనం ఏర్పాటు చేసి కవులందరినీ సాంప్రదాయబద్ధంగా సత్కరించారు .

## విశ్రాంత ఉద్యోగుల చీకటి కేకలు వినండి సార్లు ...!!!

మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)



సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం దసరాకు ముందే పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, పిఎల్ఆర్ (దీపావళి) బోనస్ ప్రకటించడంలో అన్ని కార్మిక సంఘాల కృషి శ్లాఘనీయమని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు . ఇలాంటి ఆర్థిక ప్రయోజనాలు విశ్రాంత ఉద్యోగులు వారు పని చేసినప్పుడు అనుభవించినవే అని , ఆ స్మృతులు నెమరు వేసుకుంటూ కేవలం చాలీ చాలని పెన్షన్తో బతుకు భారం మోస్తూ జీవిస్తూ ఉన్నారన్నారు . ఈ సంవత్సరం దసరా,అక్టోబర్ 2 న గాంధీ జయంతి రెండు కలసి వచ్చాయని, సింగరేణి ప్రాంతాల్లో చుక్క,బొక్క రెండు లేనిది దసరా జరుపుకోలేరని, గాంధీ జయంతి సందర్భంగా మటన్,చికెన్,వైన్ షాప్ లు మూసి ఉంటాయని, కార్మిక సంఘాలు దసరా పండుగ సెలవును అక్టోబర్ 3 కు మార్చమని యాజమాన్యాన్ని కోరుతున్నాయన్నారు . ఈ దసరా పండుగను విశ్రాంత ఉద్యోగులు కూడా జరుపుకోవడం సహజమని, ఈ పండుగలకు బ్యాంకులు సెలవులు ఉండటం మూలాన బ్యాంకులు సీఎంపిఎఫ్ ద్వారా చెల్లించే పెన్షన్ బ్యాంక్ ఖాతాలో జమ చేయదని, కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఈ నెల 26 న పెన్షన్ చెల్లించబడిందని, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉన్న కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వారు మాత్రం ప్రతి నెల ఒకటో తేదీన లేదా రెండవ తేదీన బొగ్గు విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ జమ చేయడం పరిపాటి అని అన్నారు . ఈ సారి మాత్రం దసరా అక్టోబర్ 2 న రావడం వలన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పండుగ పూట పస్తులు ఉండకుండా,వీరి చీకటి కేకలు ఆలకించాలని కోల్ ఇండియా,సింగరేణి,కోల్ మైన్స్ ప్రావిడెంట్ అధికారులతో కార్మిక సంఘ నాయకులు ఏ విధంగా పండుగ సెలవు మార్చమని డిమాండ్ చేస్తున్నట్లుగా అక్టోబర్ ఒకటో తేదీ కన్నా ముందే పెన్షన్ ఇప్పించాలని విన్నవించుకుంటున్నారని తెలిపారు .

## ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

సింగరేణి కాలనీస్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ కోసం భారత్ ఫ్యూచర్ సిటీ హైదరాబాద్ లో 10 ఎకరాల భూమిని కేటాయించిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి , ఈ విషయాన్ని ప్రతిపాదించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు అలాగే రాష్ట్ర మంత్రి డి శ్రీధర్ బాబు కు బీసీ అండ్ ఓ బి సి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ఆదివారం అధ్యక్షులు అమీర్ శెట్టి నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ నల్లపూరి రమేష్ లు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు, ప్రత్యేక అభినందనలు తెలిపారు .

## ఉపాధి హామీ దోపిడి కూలీల చెమటను తాగుతున్న అధికారులు, మధ్యవర్తులు

ఆసిఫాబాద్, కొమురం భీం

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం పేరుతో కూలీల చెమటను దోచుకుంటున్న అధికారులు, సిబ్బంది, మధ్యవర్తులు ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారు. కూలీలు వందల గంటలు కష్టపడి పనిచేసినా, వేతనాలు ఆలస్యమవడం, నకిలీ రోల్స్ సృష్టించడం, పనులు జరగకపోయినా బిల్లులు వేయడం, కూలీలకు తగిన చెల్లింపులు చేయకపోవడం వంటి అక్రమాలు బహిర్గతమవుతున్నాయి. ప్రజల ఆరోపణల ప్రకారం ఎంపీడీవోలు, ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఆడిటర్లు వరకు ఈ దోపిడీలో భాగమై ఉన్నారు. ప్రభుత్వ నిధులు లక్షల నుంచి కోట్ల వరకు దారి మళ్లిస్తున్నారని పల్లె ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాల్లో కూలీలు నిరసనలు వ్యక్తం చేస్తూ మా చెమటను తాగిన దొంగలను బహిర్గతం చేయాలి, కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

## చేడ్వాయి రైతు వేదికలో యూరియా పంపిణీ సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



చెడువాయి 28 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)

పెంచికల్పేట్ : మండలంలోని చేడ్వాయి రైతు వేదికలో ఈరోజు 444 యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్న సందర్భంగా యూరియా పంపిణీ సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. రైతులు తమ తమశిడు%ూజుా% లను సంప్రదించి టోకెన్లను పొందితే, మిగిలిన వారికి కూడా యూరియా పంపిణీ చేయబడుతుందని తెలియజేశారు.

## చేడ్వాయి రైతు వేదికలో యూరియా పంపిణీ సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



చెడువాయి 28 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)

పెంచికల్పేట్ : మండలంలోని చేడ్వాయి రైతు వేదికలో ఈరోజు 444 యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్న సందర్భంగా యూరియా పంపిణీ సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. రైతులు తమ తమశిడు%ూజుా% లను సంప్రదించి టోకెన్లను పొందితే, మిగిలిన వారికి కూడా యూరియా పంపిణీ చేయబడుతుందని తెలియజేశారు.

## రిజిస్ట్రేషన్ లేని ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజల ఆరోగ్యానికి ముప్పు

ఆసిఫాబాద్, కొమురం భీం జిల్లా ఎ సెప్టెంబర్ 28 %-% ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్

ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న నకిలీ ఆర్ఎంపీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వైద్యం చేయాలంటే తప్పనిసరిగా మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ నెంబర్, క్లినిక్ లైసెన్స్, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్ పై అర్హతలు స్పష్టంగా ఉండాలని ఆరోగ్యశాఖ నిబంధనలు చెబుతున్నాయి.

అయితే గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది డాక్టర్ పేరుతో ప్రాక్టీస్ చేస్తూ, రిజిస్ట్రేషన్ నెంబర్ చూపకుండా, చదువులేని క్వాక్ డాక్టర్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీరి నిర్లక్ష్యం వల్ల అనేక సందర్భాల్లో రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ లేని డాక్టర్లు వైద్యం చేయడం నేరమని, అలాంటి వారిపై %ఖూజ 420, 468, 304ూ% కింద కేసులు నమోదు చేయవచ్చని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటే నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తప్పనిసరి. నిజమైన డాక్టర్ అయితే రిజిస్ట్రేషన్ నెంబర్, ప్రిస్క్రిప్షన్, క్లినిక్ నెంబర్ స్పష్టంగా చూపించాలి" అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో యువత హక్కుల సాధనకై పోరాడాలి




వాంకిడి,సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి )

భగత్ సింగ్ 118 వ జయంతి కార్యక్రమాన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డి వై ఎఫ్ ఐ ఆసిఫాబాద్ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ మాట్లాడారు, వలస వాద పాలనకు వ్యతిరేకంగా భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం రావాలని సమసమాజం ఏర్పడాలని మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థ పోవాలని 23 ఏళ్ల చిరుప్రాయంలోనే తన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన విప్లవకారుడు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్.స్వాతంత్ర్యానంతరం భావితరాలకు అన్ని హక్కులు సౌకర్యాలు లభించాలని ఆశించారు.కానీ నేటి పాలకులు స్వార్థ రాజకీయాలతో ప్రజల్ని దోచుకుంటూ అభివృద్ధికి దూరంగా నెట్టివేస్తున్నారు.78 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో విద్యా వైద్యం మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందని ద్రాక్షగానే ఉన్నాయి.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత భగత్ సింగ్ స్ఫూర్తి తో పోరాటాలకు సన్నద్ధం కావాలి.మతోన్మాదానికి వ్యతిరేకంగా నిలబడాలి.మద్యం మత్తు గంజాయి డ్రగ్స్ నిషేధం కోసం ఐక్యపోరాటాలకు సన్నద్ధం కావాలి.అందరికి విద్య అందరికీ వైద్యం అందరికీ ఉపాధి అవకాశలకోసం రాబోయే రోజుల్లో భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ పాల్గొన్నారు

## సిర్పూర్(టి)లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఆసఫాబాద్ రూలర్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన ఎస్సై కమలాకర్ కులి

**అదేవిధంగా సిర్పూర్ (టి) కు బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్న నూతన ఎస్ఐ సురేష్ కు**

**స్వీట్లు తినిపించి శాలు వాలతో ఘనంగా సన్మా నించి సత్కరించిన సిర్పూర్ (టి) ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు**




సిర్పూర్ టౌన్: సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ వర్కింగ్ జర్న లిస్టులు రాజశేఖర్,మొహ మ్మద్ కబీర్ అహ్మద్,మరి యు స్నేహితులు,కరణ్, వైజ్ హుస్సేన్,చోటు లతో కలిసి సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వ హించి ఆసిఫాబాద్ కు బదిలీ పై వెళ్లి ఆసిఫాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ కమలాకర్ కు,అదే విధంగా సిర్పూర్(టి) పోలీ స్ స్టేషన్ లో బదిలీపై వచ్చి విధులు నిర్వహిస్తున్న ఎస్సై సురేష్ కు సిర్పూర్ (టి)ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు స్వీట్లు తినిపించి శాలువా లతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వా న్ ఉల్లా ఖాన్ మాట్లాడు తూ!బదిలీ అనేది సహజ మని,ఉద్యోగులందరికీ బదిలీలు ఉంటాయని కానీ ఎక్కడికి వెళ్లినా నిర్భయం గా విధులు నిర్వహించా లని అన్నారు.ఎస్సై కమ లాకర్ విధి నిర్వహణలో పారదర్శకతతో జవాబు దారితనంతో ప్రజల రక్షణ ధ్యేయంగా పేద ప్రజలకు అండగా,సామాన్య మాన వునికి తోడుగా,మధ్య తర గతి వారికి ధైర్యంగాఉంటు చట్టాలకు అతీతంగా రాజకీయ తావు లేకుండా నిర్భయంగా విధులు నిర్వ హించారని అన్నారు.ఎక్క డ ఉన్న ఇదే మాదిరిగా నిర్భయంగా సామాన్య ప్రజలకు రక్షణ కవచంగా అండగా ఉండాలని కోరా రు. ప్రస్తుతం సిర్పూర్(టి) పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న నూతన ఎస్సై సురేష్ కూడా ఎస్సై కమలాకర్ మాదిరిగానే ప్రజల రక్షణ ధ్యేయంగా సమాజ సేవ చేస్తూ పేద ప్రజలకు అండగా సామా న్య మానవునికి తోడుగా మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ చట్టా లకు అతీతంగా రాజకీయ తాగు లేకుండా నిర్భయం గా విధులు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందా లని ఎప్పటికీ ప్రజల మన సులో ఉండి పేద ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వా న్ ఉల్లా ఖాన్,జర్నలిస్టులు రాజశేఖర్,మొహమ్మద్ కబీర్ అహ్మద్,యువకులు కరణ్,వైజ్ హుస్సేన్,చోటు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



మంచిర్యాల ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చెశారు .హాజీపూర్ మండలం దొనబండ గ్రామం సాయి గార్డెన్ లో ఆదివారం హాజీపూర్ మాజీ వైస్ ఎంపీపీ బేతు రమాదేవి- రవి ఆధ్వర్యంలో పెద్దంపేట మాజీ సర్పంచ్ పెంద్రం ప్రేమ్ సాగర్ , దొనబండ మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ పోలాస నేహాన్య , పెద్దంపేట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పొట్టల శ్రీనివాస్ గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్స్ మోతే బాగ్య శాంతయ్య , నాగవెల్లి శ్రావణ్ కుమార్ , దొనబండ, పెద్దంపేట, బుద్ధిపల్లి గ్రామాల నుంచి యువకులు, మహిళలు బిజెపి పార్టీ లో చేరారు .ఈ సందర్భంగా వారికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు బిజెపి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ముందుగా బిజెపి నాయకులు, కార్యకర్తలు దొనబండ గ్రామ స్టేజి వద్ద రఘునాథ్ కు ఘన స్వాగతం పలికి అక్కడి నుంచి గ్రామంలో బైక్ ర్యాలీని నిర్వహించారు ..ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయం అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి , కార్యక్రమాలను చూసి ప్రజలు బిజెపి పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఎన్నికల నిర్వహణ అడ్డుకొనేందుకు వల్లే దగ్గరి వ్యక్తులతో కోర్టులో కేసులు వేయిస్తున్నారని అన్నారు. బీసీ రిజర్వేషన్ లను బీజేపీ పార్టీ స్వాగతిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లు తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం స్వామి రెడ్డి, బేతు రవి, రమ దేవి, గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బియ్యాల సతీష్ రావు, మాధవరపు వెంకట రమణ రావు, బొలిశెట్టి అశ్విన్, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, మడిపల్లి సత్యం, కొట్టి ప్రశాంత, హనుమాండ్ల శ్రీనివాస్, ఐలవేణి సతీష్, బొడ్డు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు.



మందమర్రి , సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):

మందమర్రి పట్టణంలో ఆదివారం వేరువేరు ప్రాంతాల్లో భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ ప్రాంతంలో ప్రజాసేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు షేక్ అజీమొద్దిన్, సెకండ్ జూన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గ దేవి మండపం వద్ద మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పివ్ హల్, రాణి దంపతులు ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణి చేసారు. ఈ సందర్భంగా మాజీ ఆర్మీ జవాన్ రాజేష్, షేక్ అజీమొద్దిన్ లు మాట్లాడుతు దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అని అన్నారు. వీరులు మరణించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు ప్రసాధించారాని మన స్వేచ్ఛకు కారణం ఎందరో త్యాగమూర్తులు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ రవీందర్, సుందిళ్ల రాజన్న, దానపల్లి తిరుపతి, రామిరెడ్డి, లక్ష్మి దేవి, నక్క వెంకటస్వామి, కుమారస్వామి, కుంబుల్, నందిపాట రాజ్ కుమార్, జావీద్ పాషా, నాగరాజు, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు..

## పటేల్ మున్నూరు కాపుల సమైఖ్యతకు పెన్ కృషి

**మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం**

**నస్పూర్ పటేల్స్ పెన్ అవగాహణ సదస్సు**

నస్పూర్ ,28,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి )బీ




తెలంగాణా రాష్ట్రంలో పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క (పెన్) మున్నూరు కాపుల సమైఖ్యతకు కృషి చేస్తుందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం అన్నారు . ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్ లో పెన్ కో ఆర్డినేటర్ లేదాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో పటేల్ మున్నూరు కాపుల పరిచయం, పెన్పై అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతు, తెలంగాణా వ్యాప్తంగా పటేల్ ఎంటర్ప్రెన్యూర్స్ నెట్వర్క్ (పెన్) సంస్థను డాక్టర్ పీఎల్ఎన్ సలాడీ పటేల్, వెంకటేశ్వరావు, బేతి శ్రీధర్, ఆకుల శ్రీనివాస్, సదానందం టీం స్థాపిందించని చెప్పారు. ఇందులో 25 లక్షల మంది సబ్యులుగా ఉన్నారని, దేశ వ్యాప్తంగా ఉన్న పటేల్ మున్నూరు కాపులను ఒక వేదిక పైకి తీసుకచ్చి సామాజిక అభివృద్ధికి, మున్నూరు కాపులను అన్ని రంగాల్లో రానించే విధంగా పెన్ కృషి చేస్తుందన్నారు. ఇందులోని ప్రతీ సభ్యుడు పటేల్స్ స్నేహ పూరితంగా, సమిష్టిగా బతుకు, బ్రతికించు అనే సింద్దాంతో ముందుకు సాగుతుందని ష్పస్టం చేశారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ చేయూతనందించుకోవాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా పెన్ విస్తరించి ఉందని, డిసెంబర్లో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సెమీనార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వర్కషాప్ లో అన్ని రంగాల పారిశ్రామిక వెత్తలు, మేదావులు, విధ్యావంతులు హాజరవుతారన్నారు. పటేల్ మున్నూరు కాపులు సామాజికంగా, విద్యా, వైద్యం, పారిశ్రామిక రంగం, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఈ వర్కషాప్ దిశా దశ నిర్దేశిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ వాలంటరీ సబ్యులు సాధినేని రమేష్ పటేల్, కాశెట్టి సుధాకర్ పటేల్, ఐండ్ల అభినవ్ పటేల్, శేఖర్ పటేల్, సాతిని అన్వేష్ పటేల్, పెంచాల వేణు పటేల్, భాస్కర్ల రాజేశం పటేల్, సత్యం పటేల్, గుమ్మడి తిరుపతి పటేల్, బోరిగం వెంకటేశ్ పటేల్, నెమిలికొండ కుమార్ పటేల్, మెక్కొండ రవీందర్, శ్రీపతి సదయ్య లు పాల్గొన్నారు.

# రద్దయిన ఇంటి నంబర్ తో రిజిస్ట్రేషనెలా?!

**మంచిర్యాల :** చెన్నూర్ పట్టణంలోని భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ లీడర్ అక్రమాలకు తెరలేపాడు. ఫేక్ ఇంటి నంబర్‌తో ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కాజేయాలని చూడగా, బాధితుడు కలెక్టర్‌ను ఆశ్రయించడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ విషయ మై విచారణ చేపట్టిన అధికారులు అసలు అక్కడ ఇల్లే లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని నిర్ధారించి, ఆపై ఆన్‌లైన్ నుంచి ఆ ఇంటి నంబర్‌ను తొలగించారు. ఇంత వరకు బాగానే ఉన్నా సదరు 'హస్తం' నేత క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో మరో డాక్యుమెంట్ చేయించగా, ఇక ఏం చేయాలో తోచక బాధితుడు న్యాయం కోసం ప్రాధేయపడుతున్నాడు.

**ఇంటి నంబర్ తొలగించినా..**

మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై గతవారం 'నమస్తే తెలంగాణ' లో 'రూ.40 వేలిస్తే.. ఏ ప్లాటైనా రిజిస్ట్రేషన్' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆ వార్త చూసిన చెన్నూర్‌కు చెందిన ఓ బాధితుడు తనకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో 'నమస్తే తెలంగాణ'ను ఆశ్రయించా డు. ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన పొరపాటు గురించి వివరించాడు. కలెక్టర్ ఆదేశాలతో రద్దు చేయబడి, ఆన్‌లైన్ నుంచి తొలగించబడిన ఇం టి నంబర్‌ను ఆధారంగా చేసుకొని సబ్ రిజిస్ట్రార్ డా క్యుమెంట్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నానని.. తనకు న్యాయం చేయాల్సిన అధికారులే.. అక్రమార్కులు, అధికార పార్టీ నాయకులతో కలిసి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ చేసేటప్పుడే ఆ ఇంటి నంబర్ ఆన్‌లైన్‌లో ఉందా.. లేదా.. అసలు అక్కడ ఇల్లు ఉందా.. దానికి సంబంధించిన ఫొటోలు ఏమైనా ఉన్నాయా.. అని చెక్ చేయకుండా సబ్‌రిజిస్ట్రార్ హద్దుల సవరణ చేస్తూ డాక్యుమెంట్ చే యడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారంటున్నా డు. అసలు ఏం జరిగిందో ఆయన కథనం ప్రకారం..

**కన్నేసిన కాంగ్రెస్ లీడర్..**

చెన్నూర్ అంబేద్కర్ కాలనీలో సర్వే నంబర్ 992/ఏ/1బీ1/2 లో బాసింగాల సాయి జయంత్, తండ్రి భద్రయ్య(బాధితుడు) 435.55 చదరపు గజాల భూమిని బొడ్ల శ్రీరాములు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాడు. కాగా, ఈ భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ పార్టీ లీడర్.. బొడ్ల సత్యనారాయణ అనే వ్యక్తిని రంగంలోకి దింపాడు. ఎలాంటి డాక్యుమెంట్లు లేనప్పటికీ.. ఈ భూమిలో ఇల్లు ఉన్నట్లు చెన్నూర్ మున్సిపాలిటీ నుంచి ఓ ఫేక్ ఇంటి నంబర్ తెచ్చుకొని దాని ఆధారంగా బొడ్ల సత్యనారాయణ పేరుమీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించు కున్నాడు. అనంతరం దాని ఆధారంగా సదరు వ్యక్తి నుంచి తనకు ఆ భూమిని విక్రయిస్తున్నట్లు ఆ కాంగ్రెస్ లీడర్ మరో డాక్యుమెంట్ తయారు చేశాడు. ఆపై నేరుగా రంగంలోకి దిగి ఈ భూమి తనదేనంటూ.. ఇక్కడికి నుంచి వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేశాడు. దీంతో ఏం జరిగిందా అని బాధితుడు ఆరా తీశాడు. లేని ఇల్లును ఉన్నట్లుగా చూపించి, ఇంటి నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిర్ధారించుకొని మున్సిపాలిటీలో దరఖాస్తు చేశారు. బొడ్ల సత్యనారాయణకు జారీ చేసిన ఇంటి నంబర్ 7-15/1ఏ ఎక్కడ ఉందో చూపించాలని, ఆ ఇల్లు ఉన్న స్థలానికి సంబంధించి యాజమాని సమర్పించిన భూమి హక్కు పత్రాలు కావాలని



మున్సిపాలిటీకి బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు. అక్కడ ఎలాంటి పేపర్లు లేవని, తప్పుదోవ పట్టించి ఫేక్ ఇంటి నంబర్ తీసుకున్నారని మున్సిపాలిటీవారు చెప్పడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు సత్యనారాయణను పిలిపించి మీ దగ్గర ఏ పేపర్లు ఉన్నాయో తీసుకురమ్మని అడిగారు. దానికి సదరు వ్యక్తి.. తప్పు జరిగింది.. ఓ కాంగ్రెస్ లీడర్ రూ.80 వేలిస్తే ఇంటి నంబర్ తీసుకొని, దానితో రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. నాకు అక్కడ ఎలాంటి భూమి లేదంటూ నిజం ఒప్పుకున్నాడు. ఈ వీడియో రికార్డు సైతం పోలీసుల దగ్గర ఉంది. దీంతో పోలీసుల సూచన మేరకు సత్యనారాయణ మున్సిపాలిటీకి పోయి నాకు ఇల్లు లేదు, ఏం లేదు ఇంటి నంబర్ క్యాన్సల్ చేయమని స్వయంగా మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు పెట్టుకున్నాడు.

**కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు.. చేతులు ఎత్తేసిన సబ్ రిజిస్ట్రార్..**

అధికార పార్టీ నాయకుడి ఒత్తిడితోనో.. మరే కారణంతోనో తెలియదు కానీ మున్సిపాల్ అధికారులు పట్టించుకోకపోవడంతో బాధితుడు నేరుగా కలెక్టర్ కు మార్ దీపక్‌ను కలిసి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పం దించిన కలెక్టర్ ఎంక్వైరీ చేసి, చర్యలు తీసుకోవాలం టూ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ మే రకు ఈ ఏడాది మార్చిలో మున్సిపల్ అధికారులు స్వ యంగా వెళ్లి ఎంక్వైరీ చేశారు. అక్కడ ఎలాంటి ఇల్లు లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని గుర్తించి ఇంటి నంబర్‌ను రద్దు చేయడంతో పాటు ఆన్‌లైన్ నుంచి తొలగించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. మార్చిలో మున్సిపల్ అధికారులు క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో బొడ్ల సత్యనారాయణ హద్దులు మారుస్తూ .. మేలో మరోసారి సదరు కాంగ్రెస్ నాయకుడికి మరో డాక్యుమెంట్ చేయించారు. దీంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. విషయం తెలుసుకున్న బా ధితుడు భద్రయ్య సబ్ రిజిస్ట్రార్ దగ్గరకు వచ్చాడు. క్యాన్సలైన ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ ఎలా చేశారని ప్రశ్నించాడు. ఈ విషయం తమకు తెలియదని సబ్‌రిజిస్ట్రార్ చెప్పడంతో ఇంటి నంబర్ మార్చిలో ర ద్దు అయ్యింది. దాని ఆధారంగా మీరు మేలో చేసిన రిజిస్ట్రేషన్ చెల్లదు. కలెక్టర్ ఆదేశాలతో సమస్య పరిష్కారమైతే.. ఆ విషయాన్ని మీ దగ్గర దాచి.. తప్పుదోవ పట్టించిన సత్యనారాయణ, సదరు కాంగ్రెస్ నా యకుడిపై చర్యలు తీసుకోండి. ఆ డాక్యుమెంట్‌ను ర ద్దు చేయండి.. అంటూ సబ్ రిజిస్ట్రార్‌ను బాధితుడు కోరాడు. దీనికి సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్‌ను క్యా న్సల్ చేసే అధికారం తనకు లేదని, ఏమైనా ఉంటే కో ర్టు నుంచి తెచ్చుకోవాలంటూ చేతులు ఎత్తేశారంటూ బాధితుడు వాపోతున్నాడు. ఎవరు చేసిన తప్పుకు.. ఎవరు కోర్టుకెళ్లాలి. కలెక్టర్ డైరెక్షన్ ఇచ్చినా అధికారులు ఇలా వ్యవహరించడం ఏమిటని.. ఇంకా ఎన్ని రోజులు కొట్లాడాలంటూ బాధితుడు వాపోతున్నాడు.

**పట్టించుకోని పోలీసులు..**

ఈ వ్యవహారం ముందు నుంచి పోలీసులకు తెలు సు. ఈ మేరకు బొడ్ల సత్యనారాయణపై ఎఫ్ఐఆర్ సై తం చేశారు. కానీ, అక్రమార్కుల నుంచి బాధితుడి భూమికి రక్షణ కల్పించడంతో మాత్రం జాప్యం చేస్తున్నారు. తనకు ఇక్కడ ఎలాంటి భూమి లేదని గతం లో పోలీసుల ముందే సత్యనారాయణ నిజం ఒప్పుకున్నాడు. స్వయంగా ఆయనే వెళ్లి మున్సిపాలిటీలో ఈ మేరకు దరఖాస్తు కూడా ఇచ్చాడు. కానీ, ప్రస్తు తం చేసుకున్న హద్దుల సవరణ డాక్యుమెంట్ ఆధారంగా మరోసారి భూమిలోకి వచ్చారంటూ బాధితు డు వాపోతున్నాడు. పదుల మందిని వెంటబెట్టుకొని వచ్చి భూమిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారం టూ ఆరోపిసు న్నాడు. ఈ విషయం తెలిసీ కూడా పో లీసులు పట్టించుకో వడం లేదంటున్నాడు. తన భూ మిపై కన్నేసిన కాంగ్రెస్ నాయకుడు మంత్రి వివేక్‌తో సన్నిహితంగా తిరుగుతూ అధికారులను గుప్పిట్లో పెట్టుకున్నాడని ఆరోపిస్తున్నారు. మంత్రి వివేక్ ఇలాంటి వారిని పక్కనపెట్టుకొని, నాలాంటి మ ధ్య తరగతి వ్యక్తులను ఇబ్బందులు గురి చే స్తుంటే ఏం చేయాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా మంత్రి వివేక్, కలెక్టర్ జోక్యం చేసుకొని తప్పుడు రిజిస్ట్రేషన్‌కు కారకులపై చర్యలు తీసుకోవడంతో పాటు, తన భూమిని తనకు అప్పగించాలంటూ బాధితుడు ప్రాధేయపడుతున్నారు. దీనిపై అ ధికారులు ఎలా స్పం దిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.

# ఆఫీసర్స్ కాలనీ అభివృద్ధిలో భాగంగా
# సిసి రోడ్ల నిర్మాణం కొరకు 34 లక్షల నిధులు మంజూరు

**ఎల్బీనగర్ :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ లో నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు 34, లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించినందుకు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం 34 లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది అలాగే కాలనీలో త్రాగునీటి సమస్య, దోమల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది మరియు ఒకటి ఒకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బాలాజీ వైస్ ప్రెసిడెంట్ వెంకట్ బెజవాడ, పవిత్ర జనరల్ సెక్రటరీ మహేష్ గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, డ్యూప్యూటీ జనరల్ సెక్రటరీ రాజశేఖర్, కోశాధికారి రఘుపతి రెడ్డి,



ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ మోహన్, మోహన్ రెడ్డి,రాంచం దర్ నాయుడు,శ్యామ్ లాల్,వీరస్వామి,ఎన్ఎన్వి శ్రీనివాస్ రమేష్ నాయుడు డి.యమ్.శ్రీనివాస్,బచ్చు శ్రీనివాస్, రమేష్, జలందర్ రెడ్డి కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# దసరా పండుగను పురస్కరించుకుని
# పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

**పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి**

**కూకట్ పల్లి :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన పలువురు పారిశుద్ధ కార్మికులకు ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సంయుక్తంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి హాజరై దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండగలను నిర్వహించాలంటూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, అదే విధంగా డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహాదారులు అనంత రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి శంకర్ రెడ్డి, సభ్యులు తాటి కిరణ్, చంద్రయ్య, వెంకటేష్ చారి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మి, శ్రీలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## సిర్పూర్ కాగజ్నగర్ తాహసిల్దార్ కార్యాలయ (సూచిక) సైన్ బోర్డ్ ఉర్దూ భాషలో ఏర్పాటు చేసిన

**తాసిల్దార్ మధు కర్ కు కృతజ్ఞతలు తెలిపిన జామా ఉర్దూ ఫౌండేషన్ అధ్యక్షులు రెహమాన్**




కాగజ్ నగర్:సెప్టెంబర్28, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:ః

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగ జ్నగర్ మండల కేంద్రంలోని ఉన్న తాహసిల్దార్ కార్యా లయ(సూచిక) సైన్ బోర్డు ను ఉర్దూ భాషలో ఏర్పాటు చేయాలని గత కొన్ని రోజు ల ముందు జామా ఉర్దూ ఫౌండేషన్ అధ్యక్షులు రెహ మాన్,సెక్రెటరీ రియాజాత్ అలీ,సభ్యులు అబ్దుల్ అజీ మ్ లు తాసిల్దార్ మధుకర్ కు వినతి పత్రం సమర్పించ గా వెంటనే స్పందించిన తహసిల్దార్ మధుకర్ తాహసిల్దార్ కార్యాలయ (సూచిక) సైన్ బోర్డును ఉర్దూ మద్యమంలో ఉర్దూ భాషలో ఏర్పాటు చేయడం తో వారికి కృతజ్ఞతలు తెలి పారు.దీనితో తెలుగు ఇంగ్లీ ష్ రాని ముస్లిం మైనార్టీల కు ఉర్దూ మీడియం చదు వుకున్న వారికి కార్యాల య సూచిక బోర్డు తెలుగు ఇంగ్లీషులో ఉండడంతో అర్థం కాక ఇబ్బంది పడే వారని అన్నారు.ప్రస్తుతం తెలుగు ఇంగ్లీష్ తో పాటు ఉర్దూలో భాష లో కూడా ఏర్పాటు చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. తాహసిల్దార్ మధుకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జామా ఫౌం డేషన్ అధ్యక్షులు రెహమా న్, కార్యదర్శి రియాజాత్ అలీ,సభ్యులు అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ మండలంలో పోలీసుల కాటన్ సెర్చ్ సైబర్ మోసాలు, రోడ్డు భద్రత,గంజాయి పై అవగాహన

**సరైన పత్రలు లేని 50 టూ వీలర్స్ వాహనాలు 5 ఆటో లను సీజ్ చేశారు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చట్టరీత్యా చర్యలు సి.ఐ ప్రేమ్ కుమార్**



సిర్పూర్ టౌన్:సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్: ప్రతినిధి కబీర్ అహ్మద్:బి

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగ జ్నగర్ మండలం ఇస్గా%శీ% గ్రామంలో ఆదివారం పోలీసులు మీకోసం లో భాగంగా సీఐ ప్రేమ్ కుమా ర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి కాటన్ సెర్చ్ నిర్వ హించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 50 టూ-వీలర్స్, 5 ఆటోలను సీజ్ చేశారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని అన్నారు.గంజాయి, సైబర్ మోసాలు,రోడ్డు భద్ర తపై ప్రజలకు అవగాహన కల్పించారు.యువత అసాంఘిక కార్యకలాపా లకు దూరంగా ఉండాలి. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు.నిర్వహిస్తే అందమైన చట్టానికి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసుల సమాచారం అందించాలని సీఐ ప్రేమ్ కుమార్ ప్రజల ను ఉద్దేశించి కోరారు. గం జాయి, సైబర్ మోసాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అభ్యసించి ఉత్తమ స్థాయిలో నిలిచి తల్లిదండ్రులకు,ఉపాధ్యా యులకు గుర్తింపు తెచ్చి చదువుకున్న పాఠశాలను మండలానికి, గ్రామానికి ప్రతేక్య తీసుకురావాలని కాంక్షించారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రుల సందర్భంగా జై భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏడవ రోజు పూజా కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ మరియు అమల దం పతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిం చినారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ అమలా ముదిరాజ్ పద్మమ్మ మరియు కార్తీక్ ముదిరాజ్ దీపక్ ముదిరాజ్ చైతన్య రెడ్డి సాయి రెడ్డి కిరణ్ యాదవ్ రంజిత్ గుప్తా అర్జున్ భావేష్ కుమార్ గోలు వంశీ మొదలగువారు పాల్గొని పూజలు నిర్వహించినారు

## శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది...
## అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుంది : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సాయి కృపా అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....శక్తి ఆరాధన ద్వారా భయం తొలగుతుంది... అమ్మవారి ఆరాధనతో ధైర్యం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), భూలక్ష్మణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.